నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 20-5-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 252 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కాశ్మీర్‌లో తలదూర్చమన్న లాతిబన్

న్యూఢిల్లీ,మే19(ఆర్ఎన్ఎ): కశ్మీర్‌లో తలదూర్చే ఉద్దేశం తమకు లేదని తాలిబన్ వెల్లడించింది. ఇతర దేశాల వ్యవహారాల్లో తలదూర్చడం తమ విధానం కాదని స్పష్టం చేసింది. 'కశ్మీర్ జీహాద్‌లో తాలిబన్ చేరిపోతుందని మీడియాలో వచ్చిన ప్రకటన పూర్తిగా తప్పు. ఇతర దేశాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదనేది ఇస్లామిక్ అమిరాత్ స్పష్టమైన విధానం అని అమిరాత్ ప్రతినిధి సుహేల్ షహీన్ ట్విట్టర్‌లో తెలిపారు. తాలిబన్ల రాజకీయ విభాగంగా అఫ్ఘాన్ ఇస్లామిక్ అమిరాత్ ప్రకటించుకుంది. కశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా భారత్‌తో స్నేహం అసాధ్యమని, కాబల్ లో అధికారం హస్తగతం చేసుకున్న తరవ్?త కశ్మీర్ ను కాఫిర్ల నుంచి విముక్తం చేస్తామని తాలిబన్ ప్రతినిధిగా చెప్పుకునే జబీవుల్లా ముజాహిద్ పేరిట వచ్చిన ప్రకటన సామాజిక మాధ్యమాల్లో సంచలనం కలిగించింది. దీనిపై కాబూల్, ఢిల్లీలోని దౌత్యవర్గాలను ఈ ప్రకటన విశ్వసనీయతపై భారత్ తాలిబన్ వర్గాలను సంప్రదించింది. ఆ సంప్రదింపుల ఫలితంగానే అమిరాత్ వివరణ ప్రకటన వెలువడిందని దౌత్యవర్గాలు తెలిపాయి.

ముస్తాబాద్‌లో వంతెనను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,మే19(నేటినిజం ప్రతినిది): రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా జిల్లెల్ల నుంచి ముస్తాబాద్ మధ్యలో రూ. 2.50 కోట్లతో నిర్మించిన వంతెనను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కృష్ణ భాస్కర్, అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ముస్తాబాద్ సెస్ నూతన భవనాన్ని, పోతుగల్ – గండిలచ్చాపేట రోడ్డులో నూతనంగా నిర్మించిన వంతెనను, కొండాపూర్ – నారాయణపూర్ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం సిరిసిల్లలో అధికారులతో కేటీఆర్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

నియంత్రిత పంటలపై మరోమారు సిఎం సమీక్ష

21న కలెక్టర్లు ,అధికారులతో చర్చకు రంగం సిద్ధం

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): వ్యవసాయరంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్న తరుణంలో సిఎం కెసిఆర్ స్పీడ్ పెంచారు. రాష్ట్రంలో నియంత్రిత పంటల సాగు విధానంపై ఈ నెల 21న సీఎం కేసీఆర్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ప్రగతి భవన్‌లో జరిగే ఈ సమావేశానికి మంత్రులు, కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు హాజరు కానున్నారు. జిల్లాల వారీగా సాగు చేయాల్సిన పంటలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలనే అంశాలను ఇప్పటికే ప్రభుత్వం ఖరారు చేసింది. దీనికితోడు జిల్లాల వారీగా పంటల నివేదికతో అధికారులు హాజరై చర్చించనున్నారు. వ్యవసాయ, వర్సిటీ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి రెండురోజులపాటు సమీక్ష నిర్వహించనున్నారు. జిల్లాల వారీగా ఏ పంట ఎంత వేయాలని అనే అంశంపై

మంత్రి చర్చించనున్నారు. వరిలో ఏ రకం విత్తనం ఎక్కడ, ఎంత వేయాలి? అనే అంశాలను ఖరారు చేయనున్నారు. జిల్లాల వారీగా పంటల మ్యాప్‌ను అధికారులు రూపొందించనున్నారు. ఈ పంటల మ్యాప్‌పై సీఎం ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. 20 లక్షల ఎకరాల్లో పత్తి, వరి 40 లక్షల ఎకరాల్లో(తెలంగాణ సోనా 10 లక్షల ఎకరాలు), కంది 15 లక్షల ఎకరాల్లో, కూరగాయలు 2 లక్షల ఎకరాల్లో, పసుపు 1.20 లక్షల ఎకరాల్లో, మిర్చి 2 లక్షల ఎకరాల్లో, సోయాబీన్ 3 లక్షల ఎకరాల్లో వేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయం తీసుకుంది. యాసంగిలో మాత్రమే మక్కలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

టెన్త్ పరీక్షల నిర్వహణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



జూన్ 3న పరిస్థితిని సమీక్షించి నివేదిక ఇవ్వాలని ఆదేశం
8తరవాత పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ కారణంగా వాయిదాపడ్డ పదోతరగతి పరీక్షలకు మైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణలో టెన్త్ పరీక్షల నిర్వహణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జూన్ మొదటివారం తర్వాత టెన్త్ పరీక్షలు నిర్వహించుకోవచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైకోర్టు విచారణ చేపట్టింది. టెన్త్ పరీక్షలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు కోర్టుకు ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని చర్యలు తీసుకుంటామని అడ్వొకేట్ జనరల్ బీఎస్.ప్రసాద్ హామీ ఇచ్చారు. జూన్ 3న పరిస్థితిని సమీక్షించి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. అప్పటికీ కేసుల తీవ్రత పెరిగితే.. పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు వెల్లడించింది. ప్రతీ పరీక్షకు రెండు రోజుల వ్యవధి ఉండాలని స్పష్టం చేసింది. అలాగే పరీక్షలు రాసే విద్యార్థులకు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోర్టు సూచించింది. దీనిపై చర్యలు చేపడతామని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో మార్చి 23న లాక్‌డౌన్ విధించిన విషయం విదితమే. దీంతో పదో తరగతి పరీక్షలను వాయిదా వేస్తూ హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. రాష్ట్రంలో కేవలం తెలుగు, హిందీ పరీక్షలు మాత్రమే జరిగాయి. మిగతా పరీక్షలన్నీ వాయిదా పడ్డాయి. అయితే పది పరీక్షల నిర్వహణపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. జూన్ 8 తర్వాత పదో తరగతి పరీక్షలు నిర్వహించుకోవచ్చు అని హైకోర్టు స్పష్టం చేసింది. పరీక్షలు నిర్వహిస్తే కరోనా నివారణ జాగ్రత్తలు పాటించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రతి పరీక్షకు మధ్య రెండు రోజుల వ్యవధి ఉండాలని సూచించింది. భౌతిక దూరం సాధ్యం కాని కేంద్రాలను మార్చాలని ఆదేశించింది. కరోనా పరిస్థితులపై జూన్ 3వ తేదీన సమీక్ష నిర్వహించి, 4న నివేదిక సమర్పించాలని కోర్టు ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉంటే ఏపీలో మాత్రం జూలైలో టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపింది. కరోనా తీవ్రతను బట్టి షెడ్యూల్ ప్రకటిస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. కరోనా కారణంగా తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలు వాయిదా పడుతూ వచ్చాయి. ఇలాంటి తరుణంలో ఎగ్జామ్స్ కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు తెలంగాణ హైకోర్టు గుడ్‌న్యూస్ చెప్పింది. వచ్చే నెలలోనే పరీక్షలు నిర్వహించాలని పచ్చజెండా ఊపింది.

సరి బేసి విధానంలో దుకాణాలకు అనుమతి

రద్దీ తగ్గించేలా అధికారులకు ఆదేశాలు
నగరంలో తెరుచుకున్న షాపులతో మొదలైన సందడి

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ సడలింపుల్లో భాగంగా నగరంలో సరి-బేసి విధానంలో దుకాణాలు తెరవాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్ తెలిపారు. నగరంలో షాపుల్లో రద్దీ తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జోనల్ కమిషనర్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో దుకాణాలకు నెంబర్లు వేస్తున్నారని చెప్పారు. కొవిడ్-19 నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికి కేటాయించిన రోజు వారి దుకాణాలు మాత్రమే తెరవాలని స్పష్టం చేశారు. దుకాణాల వద్ద కొవిడ్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని లోకేశ్ కుమార్ సూచించారు. మంగళవారం నుంచి లాక్డౌన్ నిబంధనల్లో ప్రభుత్వం సడలింపులు ఇచ్చింది. దాంతో హైదరాబాద్ రోడ్లన్నీ జనంతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం 6గంటల నుంచే మార్నింగ్ వాకర్స్‌తో రోడ్లన్నీ బిజీబిజీగా మారిపోయాయి. సడలింపులు ఇవ్వడంతో వాహనాలు కూడా భారీగా రోడ్డెక్కాయి. దాంతో పలు చౌరస్తాల వద్ద ట్రాఫిక్ జాం కూడా అయింది. నగరంలో షాపులను కూడా తెరుచుకునే వెసులుబాటును ప్రభుత్వం ఇచ్చింది. సరి బేసి విధానాన్ని అనుసరించి షాపులు ఓపెన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో జీహెచ్ఎంసీ నగరంలోని షాపులకు నెంబర్లు కేటాయించ నుంది. మంగళవారం ఉదయం నుంచి జీహెచ్ఎంసీ సిబ్బంది వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఏయే షాపులు ఓపెన్ చేయాలో డిసైడ్ చేపట్టారు. సరిబేసి విధానాన్ని ఏ షాపు పాటించకపోయినా? ఆ రోడ్డులో ఉన్న మిగతా షాపులన్నింటిని మూసివేయాలని మునిసిపల్ శాఖ జీహెచ్ఎంసిని ఆదేశించింది. అలాగే ప్రతి షాపు వద్ద సోషల్ డిస్టెన్స్ పాటించే విధంగా ఏర్పాటు చేయాలని సూచించింది. షాపుల వద్ద శానిటైజర్ ఏర్పాటు చేయడంతో పాటు షాప్ కీపర్ తప్పకుండా మాస్క్ ధరించాలని ఆదేశించింది. షాపుకు వచ్చిన వారు కూడా మాస్క్ ధరిస్తేనే వస్తువులు ఇవ్వాలని సూచించింది. మాస్కులు ధరించకుండా ఎవరైనా రోడ్లపైకి వస్తే వారికి సంబంధిత విభాగాల అధికారులు వెయ్యి రూపాయల ఫైన్ విధించాలని సూచించింది.

జేఈఈ మెయిన్ దరఖాస్తులకు మే 24 తుది గడువు

న్యూఢిల్లీ,మే19(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా మహమ్మారి విస్తరించడం, కరోనాను అరికట్టడం కోసం లాక్‌డౌన్ అమల్లోకి రావడం లాంటి పరిణమాల నేపథ్యంలో విద్యాసంస్థలు, మీ సేవా కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో చాలా మంది విద్యార్థులకు వివిధ ఎంట్రెన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో జేఈఈ మెయిన్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న విద్యార్థులకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మరో అవకాశం ఇచ్చింది. మే 19 నుంచి 24 వరకు జేఈఈ మెయిన్ దరఖాస్తులకు అవకాశం కల్పించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్ణయించిందని, మే 24 లోపు అభ్యర్థులందరూ తమ దరఖాస్తు పక్రియను పూర్తిచేసుకోవాలని హెచ్చార్డీ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ సూచించారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా జేఈఈ అప్లికేషన్స్ విండోను మే 19న ఓపెన్ చేశారని, మే 24న తిరిగి క్లోజ్ చేస్తారని మంత్రి వెల్లడించారు.

వానాకాలంలో కంది, పత్తి పంటలే వేయండి

అధికారులతో సమీక్షలో మంత్రి నిరంజన్ సూచన
నేడు మరోమారు సమీక్షించనున్న మంత్రి

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): వానాకాలంలో కంది, పత్తి పంటలు ఎక్కువగా సాగు చేయాలని, యాసంగి లోనే మొక్కజొన్న సాగు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి రైతులకు సూచించారు. 10 లక్షల ఎకరాల్లో తెలంగాణ సోనా సాగుకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్కార్ చెప్పిన పంటలే సాగు చేస్తూ.. పంట వేయడం నుంచి మొదలుకొని అమ్ముకునే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. నియంత్రిత పంటల సాగుపై హాకా భవన్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధి కారులు, నిపుణులు, శాస్త్రవేత్తలతో మంత్రి నిరంజన్ రెడ్డి సమావేశమై చర్చించారు. సిఎం కెసిఆర్ ఇప్పటికే పంటల సాగుపై చేసిన సూచనలపై ఆయన మరోమారు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియంత్రిత పంటల సాగుపై ఈ నెల 21న సీఎం కేసీఆర్ అధ్యక్షతన సమావేశం జరగబోతుందని తెలిపారు. వానాకాలంలో 1.35 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంపై దృష్టి సారించారని, అందుకే ఒక సమగ్ర వ్యవసాయ విధానం ఉండాలని పట్టుబట్టి కార్యాచరణకు శ్రీకారం చుట్టారని మంత్రి పేర్కొన్నారు.

బుధవారం ఉదయం 10 గంటలకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సమగ్ర వ్యవసాయ విధానంపై సమావేశం ఉంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశానికి రైతుబంధు సమితి రాష్ట్ర, జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు హాజరు కానున్నారు.

194 ఏఈవో గ్రేడ్-2 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

హైదరబాద్,మే 19: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 194 వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈవో) గ్రేడ్-2 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పొరుగు సేవల విధానంలో పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాలని వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏఈవో పోస్టుల భర్తీకి అనుమతించిన సీఎం కేసీఆర్‌కు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖలో 2,638 ఏఈవో పోస్టులకు గానూ 2,444 మంది విధుల్లో ఉన్నారని తెలిపారు. సమగ్ర వ్యవసాయ విధానం అమలు కోసం మిగిలిన 194 క్లస్టర్లలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఏఈవోల భర్తీకి ఆదేశాలు జారీ చేశామన్నారు. రెగ్యులర్ ప్రాతిపదికన అధికారులను నియమించే వరకు క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు రాకుండా వీరిని నియమించడం జరుగుతుందన్నారు. సమగ్ర వ్యవసాయ ప్రణాళిక అమలుతో రైతును మరింత ఉన్నతస్థితిలో ఉంచాలన్నదే సీఎం కేసీఆర్ ఆశయమని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

టీఆర్ఎస్‌లో చేరిన ఏర్గట్ల జడ్పీటీసీ సభ్యుడు

నిజామాబాద్,మే19(ఆర్ఎన్ఎ): బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకుడు రేండ్ల రవితో పాటు వీరి అనుచరులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఇతర పార్టీల నేతలు ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఏర్గట్ల జడ్పీటీసీ గు÷-లలె రాజేశ్వర్‌రావు టీఆర్ఎస్‌లో చేరినట్లు మంత్రి ప్రకటించారు. ఏర్గట్ల మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు మంత్రి. బీడు భూములకు కాళేశ్వరం నీళ్లు పారించి.. పంటలు సమృద్ధిగా పండేలా సీఎం చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమ కోసం సీఎం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. రైతులు లాభసాటి పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. నియంత్రిత పంటల సాగుపై త్వరలోనే సీఎం కేసీఆర్ సమీక్షిస్తారని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పూర్ణానందం, ఎంపీటీసీ జక్కని మధు, సర్పంచ్ లావణ్య గంగాధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

లక్షదాటిన కరోనా కేసులు - 24గంటల్లో 4,970 కొత్తవే

పాజిటివ్ కేసులు 10,1139 చేరిక

న్యూఢిల్లీ,మే19(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా వైరస్ విజృంభణ వేగంగా కొనసాగుతోంది. భారత్‌లో ఇప్పటికే కోవిడ్ 19 కేసులు లక్ష దాటాయి. గడిచిన 24గంటల్లో 4,970 కొత్త కేసులు, మరణాలు నమోదయ్యాయని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో ఇండియాలో మొత్తం పాజిటివ్ కేసులు 10,1139 చేరగా.. మరణాల సంఖ్య 3,163 కు పెరిగింది. ప్రస్తుతం దేశంలో 58వేల 802 కరోనా యాక్టివ్ కేసులున్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెల్త్ బులిటెన్ లో పేర్కొంది. ఇప్పటివరకు కరోనా మహమ్మారి తో కోలుకుని 39,173మంది డిశ్చార్జ్ అయ్యారు. అటు మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 35,058 చేరింది. 1,249మంది కోవిడ్ తో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులో 11,760 పాజిటివ్ కేసులు, 81 మరణాలు నమోదయ్యాయి. గుజరాత్ లో 11,745 కోవిడ్ బారిన పడగా, 694మంది చనిపోయారు. దేశరాజధాని ఢిల్లీలో కరోనా కేసులు 10వేలు దాటాయి. ప్రస్తుతం ఢిల్లీలో కరోనా కేసులు 1,00,54 నమోదు కాగా, 168మంది ఈ వైరస్ తో మృత్యువాత పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా రాకాసి విలయతాండవం చేస్తోంది.

తెలంగాణలో మరో 41 కరోనా పాజిటివ్ కేసులు

ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో సోమవారం మరో 41 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అందులో జీహెచ్ఎంసీ పరిధిలో 26, మేడ్చల్ జిల్లాలో మూడు, వలసదారులకు సంబంధించి 12 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య 1,592కి చేరుకుంది. అందులో వలసదారులు 69 మంది ఉన్నారు. సోమవారం 10 మంది కోలుకోగా, మొత్తం ఇప్పటివరకు 1,002 మంది డిశ్చార్జి అయ్యారు. ఇప్పటివరకు 34 మంది మృతి చెందగా, ప్రస్తుతం 556 మంది చికిత్స పొందుతున్నారని ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన బులెటిన్ విడుదల చేశారు. ఇక గత 14 రోజులుగా ఒక్క కరోనా కేసు కూడా నమోదుకాని జిల్లాలు 25 ఉన్నాయి. మరోవైపు రాష్ట్రంలో ఇప్పటివరకు డిశ్చార్జి అయినవారిలో 663 మంది పురుషులు, 339 మహిళలున్నారు. ఇక డిశ్చార్జి అయినవారిలో 61 నుంచి 70 ఏళ్లవారు 60 మంది ఉండగా, 71 నుంచి 80 ఏళ్ల మధ్య వయసున్న వారు 15 మంది ఉండటం విశేషమని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇప్పటివరకు తెలంగాణలో 69 మంది వలస కూలీలకు కరోనా పాజిటివ్ వచ్చింది. సోమవారం 10 మంది డిశ్చార్జ్ కాగా ఇప్పటివరకూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,002 మంది డిశ్చార్జ్ అయ్యారు. 556 మందికి చికిత్స కొనసాగుతోంది. కరోనాతో ఇప్పటి వరకు 34 మంది చనిపోయినట్లు తెలంగాణ వైద్యారోగ్య శాఖ హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది.

చరిత్రలో నేటినిజం



ఇదొక మానవీయ విషాదం.

నేటినిజం
బుధవారం 20-5-2020

కరోనా వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనడానికి దేశవ్యాప్తంగా విధించిన లాక్‌డౌన్‌లు, ప్రజా జీవితాన్ని స్తంభింపజేయడమే కాదు, కల్లోల పరిచాయి. దిన వేతనాలపై ఆధారపడే వారి మీద ఇది పిడుగుపాటు అని, ఆర్థిక వ్యవస్థకు ఇది గొడ్డలివేటు, అనేక ఉపాధులను, వ్యాపారాలను చావుదెబ్బ తీస్తుందని సహజంగానే ఆందోళన కలిగింది. కానీ, ఎవరూ ఊహించని విధంగా కరోనా లాక్‌డౌన్ కల్లోలానికి ప్రతీకగా కోట్లాది మంది వలసశ్రామికుల పాదయాత్ర ప్రత్యక్షమైంది. ఈ దేశ వాస్తవికతను అత్యంత స్పష్టంగా, దయనీయంగా ఆవిష్కరించింది. జరుగుతున్న అభివృద్ధి వెనుక ఉన్నది ఏ హస్తాలో తెలియజెప్పింది. అసంఖ్యాకులైన శ్రామికులు, తమ స్వస్థలాలకు వెళ్లాలనే ఉద్దేశంతో, యుద్ధప్రాంతాల్లో ఉన్నట్టో, ప్రకృతివైపరీత్యాలు ముంచుకువచ్చినట్టో తరలిపోవడం ఒక వేదనాభరితమైన దృశ్యం. గమ్యాన్ని చేరుకోవాలనే వారి సంకల్పం ముందు ప్రభుత్వం నిస్సహాయంగా నిలబడిపోయింది. వారి పాదయాత్ర వేస్తున్న ప్రశ్నల ముందు, నిలదీస్తున్న నైతికత ముందు వ్యవస్థే దోషిగా నిలబడింది. ఈ మానవీయ సంక్షోభాన్ని స్పృశించి, కనీస ఉపశమనాన్ని, కాసింత ఆదరువును, అన్నపానాలను అందించడానికి మానవత్వపు తపనే ముందుకు వచ్చింది. దుఃఖాన్ని చూడలేని, బాధను పంచుకోకుండా ఉండలేని మనుషులు, అంతిమంగా మనిషికి మనిషికి మధ్య ఉండవలసింది మానవీయ సంబంధమే అని నమ్మే మనుషులు రంగంలోకి దిగారు. కాలపరీక్షలో శిరస్సు అవనతం కాకుండా మనిషి పరువును కాపాడుతున్నారు. ఎందరో ఉన్నారు మహానుభావులు, ఎన్నో ఉంటాయి ఉదాహరణలు.

కానీ, ఒక నమూనా చెప్పదలచుకుంటే తెలంగాణలో జాతీయరహదారి 44 పై జరుగుతున్న ప్రయత్నాలను చెప్పుకోవాలి. జాతీయరహదారి 44 అంటే, భారతదేశపు నిడివిని, వైవిధ్యాన్ని, విస్తృతిని చెప్పడానికి ఉపయోగించే కశ్మీర్ కన్యాకుమారులను కలిపే రహదారి. స్థానికంగా చెప్పుకోవాలంటే, హైదరాబాద్ నుంచి నాగపూర్ వెళ్లే రహదారి. ఈ దారి మీద చెన్నై నుంచి, కేరళ నుంచి, కర్ణాటక నుంచి ఉత్తరప్రదేశ్, బిహార్ జార్ఖండ్ వెళ్లే వలస కార్మికులంతా బారులు తీరి ప్రయాణిస్తున్నారు. లాక్‌డౌన్ సడలింపులు ఆచరణలోకి వచ్చి ఒక వారం రోజుల నుంచి ట్రక్కుల మీద వెడుతున్న కార్మికులు పెరిగారు. కానీ, సైకిళ్ల మీద, మోటార్‌సైకిళ్ల మీద వెళ్లే వారితో పాటు, కాలినడకన సాగుతున్న బృందాలు కూడా ఇంకా అనేకం జాతీయ రహదారిపై యాత్రలో ఉన్నాయి. ఇప్పుడు సగం దారిలో ఉన్నవారు ఇంకో రెండు వారాలు గడిస్తే గానీ గమ్యాలు చేరరు. ఇప్పుడిప్పుడే మొదలైనవారు చెప్పనక్కరలేదు. నాలుగో లాక్‌డౌన్‌లో ప్రకటించిన సడలింపులు వారి ప్రయాణాన్ని ఎంతవరకు సరళం చేస్తాయో తెలియదు. జాతీయ రహదారిపై నిజామాబాద్, ఆర్మూర్‌ల సమీపంలోని పెర్కిట్ గ్రామం దగ్గర యాభైరోజులకుపైగా సాగుతున్న సహాయశిబిరం మానవీయ ఆచరణకు, సమష్టి భావనకు ఒక మచ్చు తునక. మూడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, కొందరు చొరవ కలిగిన సామాజిక కార్యకర్తలు కలిసి, వేలాదిమందికి భోజనం అందిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి దాకా పన్నెండు గంటలపాటు ఎడతెగకుండా సాగే ఆ శిబిరం రోజుకు 300 మందికి భోజనం పెట్టాలనే ఆశయంతో మొదలై, అవసరం పెరిగి ఇప్పుడు 5 వేల మందికి పైగా సేవ చేస్తున్నది. ఒక మండల విద్యాశాఖాధికారి, తెలంగాణ ఉద్యమంతో కలసినడిచిన ఒక స్థానిక కార్యకర్త చొరవ తీసుకుని, వందల మందిని ఈ కృషిలో భాగస్వాములను చేశారు. కూలీలను తరలిస్తున్న లారీలకు ఎదురుపడి, అన్నం పెడుతున్నాం, తినడానికి రండని కేకలు పెడుతున్న ఒక ప్రధానోపాధ్యాయుడిని అక్కడ చూడవచ్చు. వడ్డిస్తున్న ఉపాధ్యాయులను చూడవచ్చు.

ఆ శిబిరానికే వచ్చి తమకు చేతనైనంత సాయం చేసేవారు, పండో ఫలమో ఇచ్చే వారు కనిపిస్తారు. రోజుకో రెండు ట్రిప్పులు మహారాష్ట్ర సరిహద్దుదాకా కూలీలను చేరవేయడానికి ఒక ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ యజమాని బస్సులను పంపిస్తాడు. నిజామాబాద్, ఆదిలాబాద్ దాటితే, మహారాష్ట్రలో అడివి బాట. ఇక్కడి ఆదరణ వారికి ఎంతో విలువైనది. రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు విఫలమైన చోట, ఈ ప్రయత్నం గొప్ప ఫలితం ఇచ్చింది. సామాజిక మాధ్యమాలలో ఈ కార్యాచరణ గురించి తెలుసుకుని, అనేకమంది దాతలుగా మారారు, కార్యకర్తలుగా మారారు. ఆ చివర నిజామాబాద్‌లో ఉన్నట్టే ఒక శిబిరాన్ని హైదరాబాద్ శివార్లలో నిర్వహిస్తే మంచిదని వివిధ రంగాలకు చెందిన సామాజిక కార్యకర్తలు మేడ్చల్ దగ్గర తమ ప్రయత్నాన్ని సాగిస్తున్నారు.

ఇదేదో అన్నదాన శిబిరం నడపడం కాదు. ప్రచార కార్యక్రమమూ కాదు. ఇక్కడ ఆదరణ పొందుతున్నవారు కేవలం ఆకలిగొన్నవారు కాదు. ఇదొక మానవీయ విషాదం. ఇదొక చారిత్రక సంక్షోభం. దారి వెంట పోతున్న ఈ అనామక, అసంఖ్యాక శ్రమజీవులు, భిక్షుకులు కాదు. ఈ దేశ సంపద మీద హక్కు కలిగిన భారతీయులు. మనలోపలే ఉంటూ, మనం వెలిగా ఉంచిన ఈ కార్మికులను ఒక్కసారైనా, ఈ కష్టకాలంలో అయినా అక్కున చేర్చుకుంటున్నది తక్కిన సమాజం. ఈ ఐక్యత గొప్పది. ఈ సహానుభూతి, ఆర్ద్రత విలువైనవి. జరుగుతున్న సమస్తమూ ఆశలను తుంపేస్తున్నప్పుడు, ఒక నిస్సత్తువ ఆవహిస్తున్నప్పుడు ఈ చేయూత ఒక వాగ్దానం...!

సూపర్ సైక్లోన్‌గా మారిదూసుకొస్తున్న ఎంఫాన్

బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటనున్నట్లు ఐఎండి వెల్లడి

భువనేశ్వర్,మే19(ఆర్ఎన్ఎ): ఎంఫాన్ సోమవారం అతి తీవ్ర తుఫాన్ సూపర్ సైక్లోన్ గా మారి ఈశాన్య బంగాళాఖాతం వైపు పయణిస్తుందని భారత వాతావరణశాఖ ఐఎండి తెలిపింది. ఈ నెల 20న పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ మధ్య దిఘా, హతియా దీవుల వద్ద తీరాన్ని దాటుతుందని ఐఎండి వెల్లడించింది. తీవ్ర తుపాన్‌గా మారిన తర్వాత బంగాళాఖాతంలో ఎంఫాన్ మరింత శక్తిమంతంగా తయారై తీరంవైపు నెమ్మదిగా కదలనున్నట్టు వివరించింది. ఆ తర్వాత అది ఉత్తర, ఈశాన్య దిశల్లో కదిలి వాయువ్య బంగాళాఖాతంలో వేగం పుంజుకుంటుందని తెలిపింది. బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటే సమయంలో తీవ్ర తుపాన్‌గా మారుతుంది. ఫలితంగా ఆ ప్రాంతాల్లో తీవ్ర గాలులతో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి తెలిపింది. దీని ప్రభావం ఒడిషా తీర ప్రాంత జిల్లాలపైనా ఉంటుందని ప్రత్యేక సహాయ కమిషనర్ పికె జెనా తెలిపారు. ప్రభావిత జిల్లాల నుంచి ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఒడిషా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. ఈనెల 21 వరకు సముద్రంలోకి వెళ్లొద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. ఇప్పటికే ఒడిషాలో 10, బెంగాల్‌లో 7 ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను మోహరించారు.

ఆర్థిక వ్యవస్థపై ఇప్పుడు దృష్టి సారించాలి

కరోనా నివారణలో కలెక్టర్లు, ఎస్పీల కృషి ప్రశంసనీయం

కరోనాపై పోరాడుతూనే ఆర్థిక ప్రగతిని సాధించాలి

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం జగన్

అమరావతి,మే19(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నివారణలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు అద్భుతంగా పనిచేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిప్రశంసించారు. క్షేత్ర స్థాయిలో గ్రామ వాలంటీర్, సచివాలయం, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎం, డాక్టర్లు, కానిస్టేబుళ్లు, ఎస్సైలు, పారిశుద్ధ్య కార్మికులు అంతా అద్భుతంగా పని చేశారన్నారు. మంగళవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తాను ప్రతిసారీ చెప్తున్నట్లుగా తన బలం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలేనని అన్నారు. మీరంతా ఉత్తమ సామర్థ్యం ఉన్న వారిగా గుర్తించాం. పూర్తి నమ్మకం, విశ్వాసం మీపై పెట్టాను. అందుకే మీరే మా బలమని చెప్తున్నాను. కలెక్టర్లు, ఎస్పీలు బాగా పరిపాలన చేస్తే.. ప్రభుత్వం కూడా బాగా పరిపాలన చేసినట్టే అని జగన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం ఇప్పుడు నాలుగో విడత లాక్‌డౌన్‌లోకి అడుగుపెట్టాం. ఇంతకుముందు మనం అనుసరించిన పద్ధతి వేరు. నాలుగో విడత లాక్‌డౌన్లో అనుసరిస్తున్న పద్ధతి వేరు. ఈ విడతలో మనం ఆర్థిక వ్యవస్థను తిరిగి ప్రారంభించాల్సి ఉంటుంది. కోవిడ్ -19 నివారణపై మన దృష్టి పోకుండానే, మరోవైపు ఆర్థిక వ్యవస్థను ప్రారంభించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎకానమీ పూర్తిగా ఓపెన్‌కావాలి. కలెక్టర్లు, ఎస్పీలు అందులో భాగస్వామ్యం కావాలి. షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, మతపరమైన

కార్యక్రమాలు, సదస్సులు ఇవి తప్ప మిగిలిన చోట అంతా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకుని వాటిని ప్రారంభించాల్సి ఉంది. చిన్న చిన్న దుకాణాల దగ్గరినుంచి ప్రతీదీ ఓపెన్ చేయాలి. రాబోయే రెండు మూడు రోజుల్లో కూడా ప్రజా రవాణా ప్రారంభం అవుతుంది. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ట్యాక్సీలు, ప్రైవేటు వాహనాలు ప్రారంభం అవుతాయి. తప్పనిసరిగా మాస్క్ ధరించాలి, భౌతిక దూరం పాటించాలి. ఈ రెండూ తప్పనిసరిగా పాటిస్తూ.. అన్నీ ఓపెన్ కావాలి. మనం కోవిడ్-19తో కలిసి జీవించాల్సి ఉంటుంది. కోవిడ్ -19 సోకిన వారిని వివక్షతో చూడ్డం అన్నది సమాజం నుంచి తొలగించాలి. ప్రజల్లో భయాందోళనలను పూర్తిగా తొలగించాలి. కరోనా సోకిన వారిని వివక్షతతో చూడకూడదు. రాబోయే కాలంలో కోవిడ్ రానివారు ఎవ్వరూ ఉండరేమో?. అది వస్తుంది.. పోతుంది కూడా. కోవిడ్ పట్ల భయాన్ని తొలగించాలి. ఈ వైరస్ పట్ల ప్రజల్లో అవగాహన, చైతన్యాన్ని కలిగించాలి. ప్రజలు తమకు తాముగా ముందుకు వచ్చి కరోనా పరీక్షలు చేయించుకునేలా చూడాలి. వారు స్వచ్ఛందంగా తమ ఆరోగ్య పరిస్థితి గురించి చెప్పే పరిస్థితి రావాలి. దీన్ని మనం ప్రోత్సహించాలి. పరీక్షలకోసం ఎవర్ని సంప్రదించాలి? ఎక్కడకు వెళ్లాలి? ఎలా పరీక్షలు చేయించుకోవాలన్నది ఎడ్యుకేట్‌చేయాలి?. పరీక్షల సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. రాబోయే రోజుల్లో వైఎస్సార్ విలేజ్, వార్డు క్లినిక్స్‌ను తీసుకొస్తున్నాం. వీటి నిర్మాణం కలెక్టర్ల ప్రథమ పనిగా భావించాలి. అనుమానం ఉన్నవారు అక్కడకువెళ్లి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకునే పక్రియ చాలా సాఫీగా సాగిపోవాలి. ప్రజలకు అందుబాటులో టెస్టింగ్ సదుపాయాలను తీసుకు వెళ్లాలి. ప్రజల్లో పూర్తిగా భయాందోళనలను తొలగించాలి. కంటైన్ మెంట్ క్లస్టర్ల పరిధిని తగ్గించుకుంటూ వెళ్లాలి. భౌతిక దూరం పాటించేలా, మాస్క్‌లు ధరించేలా, చేతులు శుభ్రపరుచుకునేలా ప్రజల్లో పూర్తి అవగాహన, చైతన్యం కలిగించాలని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కొడాలి నాని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సిఎస్ నీలం సాహ్ని, డిజిపి గౌతం సవాంగ్ తదితరులు పాల్గొన్నారు.

లాక్‌డౌన్ ఉల్లంఘన.. ఆధ్యాత్మిక గురువు అంత్యక్రియల్లో వేలాది మంది

భోపాల్, మే 19 : లాక్‌డౌన్ నిబంధనలు ఉల్లంఘించి.. ఓ ఆధ్యాత్మిక గురువు అంత్యక్రియల్లో వేలాది మంది పాల్గొన్నారు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లోని కత్ని జిల్లాలో ఆదివారం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆధ్యాత్మిక గురువు దేవ్ ప్రభాకర్ శాస్త్రి(82) దాదాజీగా ప్రసిద్ధి. గత కొంతకాలంగా కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ప్రభాకర్ శాస్త్రి ఆదివారం తుదిశ్వాస విడిచారు. దాదాజీ మృతి చెందారని వార్త తెలుసుకున్న ఆయన భక్తులు.. కత్ని జిల్లాకు వేలాది సంఖ్యలో చేరుకున్నారు. లాక్‌డౌన్ నిబంధనలు పాటించకుండా.. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలకు చెందిన నాయకులతో పాటు నటుడు అష్‌తోస్ రానా కూడా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ దృశ్యాలను కొందరు చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు.

ఈ దృశ్యాలపై కత్ని జిల్లా కలెక్టర్ షషీ భూషణ్ సింగ్ స్పందించారు. దాదాజీ అంత్యక్రియల్లో లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించలేదు. ప్రతి ఒక్కరూ భౌతిక దూరం పాటించారని తెలిపారు.

దాదాజీ భౌతికకాయానికి మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, బీజేపీ జాతీయ జనరల్ సెక్రటరీ కైలాష్ విజయ్‌వర్గీయ, మాజీ సీఎం కమల్‌నాథ్, కాంగ్రెస్ సీనియర్ లీడర్ దిగ్విజయ్ సింగ్‌తో పాటు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. అయితే కరోనా వైరస్ నియంత్రణ చర్యల్లో భాగంగా మే 31వ తేదీ వరకు లాక్‌డౌన్‌ను కేంద్రం పొడిగించిన విషయం విదితమే. అంత్యక్రియలకు కేవలం 20 మంది కంటే ఎక్కువ హాజరు కావొద్దని కేంద్రం ఆదేశించింది.

దేశానికి దిక్సూచి కానున్న తెలంగాణ సాగు

హైదరాబాద్, మే 19.దేశవ్యాప్తంగా వ్యవసాయరంగంఏ9 లో విప్లవాత్మక మార్పులు రావాలి. కేంద్రం అధునాత వ్యవసాయ విధానంతో ముందుకు రావాల్సి ఉంది. నీటి లభ్యత,నేలల స్వభావం మేరకు పంటలు పండించడమే గాకుండా ఎగుమతులు లక్ష్యంగా మన వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. కరోనా నేపథ్యంలో మన అనుభవాల మేరకు ప్రపంచంలో ఆహారధాన్యాల ఎగుమతుల్లో ముందుండేలా కేంద్రం చర్యలకు ఉపక్రమించాలి. కెల్లాగ్స్ లాంటి మక్కతో తయారు చేసిన కార్న్‌ఫ్లేక్స్ స్వతహాగా మనం తాయరు చేసుకోవచ్చు. మనదగ్గర పుష్కలంగా మక్కలు పండుతాయి. ఇలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహ కాలు ఇస్తే దేశీయంగ యువతకు ఉపాధి దక్కడమే గాకుండా, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కూడా దక్కుతాయి. లాక్‌డౌన్ వేళ ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేస్తోన్న కేంద్రం మన వనరులను ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపై దార్శనికత కానరాలేదు. అలాగే సమస్యలపై రాష్ట్రాలతో చర్చించే సామసం చేయలేదు. ఈ దశలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించబోయే నూతన వ్యవసాయ విధానానికి సంబంధించిన అంశాలను పరిశీలిస్తే సిఎం కెసిఆర్ దార్శనికతను గమనించవచ్చు. సస్యవిప్లవం దిశగా తెలంగాణ వేస్తున్న అడుగులు శరవేగంగా పడుతున్నాయి. తీసుకుంటున్న చర్యలు సాకారం అవుతున్న వేళ భవిష్యత్‌లో తెలంగాణ వ్యవసాయం కంగా పురోగమించడం కళ్లకు కనపడుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టుల కోసం సిఎం కెసిఆర్ పడుతున్న తపన,జరగుతున్న పనులు చూస్తుంటే గోదావరి, కృష్ణమ్మ గలగలలు తెలంగాణ మెట్ట భూములను తడపడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల చేపట్టిన ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. అలాగే హరితహారంతో కోట్లాది మొక్కలు నాటారు. మిషన్ కాకతీయతో చెరువులకు మహర్దశ పట్టింది. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీరు రాబోతున్నది. ఎవరుకూడా ఇష్టం వచ్చినట్లుగా వారికి అనుకూలమైన పంటలు వేయకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించాలన్న లక్ష్యం మంచి నిర్ణయంగా స్వాగతించాలి. అలా చేయని వారికి రైతుబంధు ఇవ్వబోమని కూడా చెప్పడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇలాంటి నిర్ణయం తెలంగాణకే కాదు అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది. నిజానికి ఏ రాష్ట్రంలో ఎలాంటి వసతులు, వనరులు ఉన్నాయో గుర్తించి కేంద్రమే ఆయా పంటల విధానం తీసుకుని వచ్చి వాటిని మార్కెటింగ్ చేస్తే బాగుండేది. కంపెనీల వెంటపడి వారికి కోట్ల రూపాయలు తగులబోసి కాలుష్యం కొనితెచ్చుకునే కన్నా వ్యవసాయాన్ని లాసాటి చేసే మార్గాలను అనుసరించాలి. అప్పులు లేకుండా సొంత పెట్టుబడితో తెలంగాణ రైతులు వ్యవసాయం చేసుకొనే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర రైతాంగానికి చేసిన సూచన అన్ఇన రాష్ట్రాల రైతులకు వర్తిస్తుంది. గుడ్డిగా అనుభవంలో ఉన్న పంటలతోనే నెగ్గుకు రావడం కన్నా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. సేంద్రియవ్యవసాయానికి ప్రపంచం పట్టంకడుతున్న వేళ అలాంటి విధానాలను అవలంబించాలి. తెలంగాణ పంటలు హాట్ కేకుల్లా అమ్ముడుపోయే పరిస్థితి రావాలన్న సిఎం కెసిఆర్ ఆకాంక్షలో ఓ లక్ష్యం దాగుంది. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసి రైతాంగం మంచి ఫలితాలు సాధించాలని కేసీఆర్ ఇచ్చిన పిలుపు రైతులకు స్ఫూర్తిమంతం కావాలి. నిజానికి తెలంగాణలో వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యం మరెక్కాడా దక్కడం లేదు. నీటి వసతులతో పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారు. అలాగే పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏటా పదివేలు అందిస్తున్నారు. రైతులకు బీమా సౌకర్యం కల్పించారు. తెలంగాణ అద్భుత వ్యవసాయ రాష్ట్రంగా

అవతరించేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. విభిన్న రకాల నేలలు ఉండటం వల్లే ఇక్కడ అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ ఇక్రిశాట్ తన పరిశోధనలను కొనసాగిస్తోంది. నల్లరేగడి, ఎర్ర, ఇసుక, తేలికపాటి, క్షార నేలలతోపాటు అనుకూలమైన వాతావరణ, పర్యావరణ, సమశీతోష్ణ వలయం ఉండటంతో అన్ని రకాల పంటలకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. దీంతో పంటల ఉత్పత్తిలో తెలంగాణ అనేక రికార్డులను బద్దలు చేస్తోంది. తుపానులు, ప్రకృతి వైపరీత్యాలు చాలా తక్కువ. ద్రాక్ష, మామిడి వంటి వాటిలో తెలంగాణకు ప్రత్యేకత ఉంది. ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా చివరి దశకు చేరుకుంటున్నాయి. వివిధ రకాల పంటలతో దేశ, విదేశాలకు అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదుగుతోంది. ఇన్ని అవకాశాలు ఉన్న దశలో ప్రభుత్వం సూచించిన పంటలు పండించి రైతులు లాభాలు సాధించాలి.ఈ ఏడాది నియంత్రిత విధానంలో పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలి. అందరూ ఒకే రకమైన పంట వేసి నష్టపోకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉండే పంటలు సాగు చేస్తే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సిఎం కెసిఆర్ స్వయంగా హామీ ఇచ్చారు. ఆ మేరకు కందిపంట వేస్తే తామే కొనుగోలు చేస్తామని ప్రకటించారు. పరితోపాటు ప్రభుత్వం చెప్పిన పంటలు కాకుండా ఇతర పంటలు సాగు చేస్తే రైతుబంధు పథకం రాదని సిఎం కెసిఆర్ కుండబద్దలు కొట్టారు. ప్రభుత్వం సూచించిన పంటలను సాగు చేసి రైతుబంధు సదుపాయం పొందాలని కోరారు. అలాగే నియంత్రిత విధానంలో సాగు చేయించేలా రైతులకు అవగాహన కల్పించి రైతుబంధు ఇప్పించడంపై కలెక్టర్లు పోటాపోటీగా పనిచేయాలన్నారు. రైతుబంధు పథకం కోసం ఇప్పటికే రూ. 2 వేల కోట్లు కేటాయించారు. అంతర్జాతీయ మార్కెట్‌కు తెలంగాణలో పండే ధాన్యం అమ్ముడుపోవాలి. అంతర్జాతీయ మార్కెట్‌లో సన్న బియ్యానికి డిమాండ్ ఉంది. అంటే అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న పంటలను వేస్తూ లాభాలు ఆర్జిస్తే మంచిదని సిఎం కెసిఆర్ చేసిన సూచన దేశంలోని ప్రతి రైతుకు వర్తిస్తుంది. ఇలా చేయడం వల్ల రైతులు ఆర్థికంగా బలపడగలరు. దేశంలో ఇలాంటి ఆలోచన రావడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇది ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకం కాగలదనడంలో సందేహం లేదు.

దేవాదుల ప్రధాన కాలువను పరిశీలించిన ఎర్రబెల్లి

వరంగల్ రూరల్, మే 19: తెలంగాణను సస్యశ్యామలం చేయాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

ఆయన ఈ రోజు దేవాదుల ప్రధాన కాలువను పరిశీలించారు. దశాబ్దాల కల నేరవేరిందని, తన జీవితంలో ఈ ప్రాంతంలోని కాలువల్లో నీటిని చూస్తాననుకోలేదని చెప్పారు.

రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. ప్యాకేజీ-46లోని దక్షిణ ప్రధాన కాలువ ద్వారా ఐదు రోజుల క్రితం నీటిని విడుదల చేశారు. దీనిద్వారా సంగెం మండలంలోని 12 గ్రామాల్లోని 18 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. మంత్రి వెంట వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మన అశ్వగంధకు కరోనాను అడ్డుకునే శక్తి

జపాన్ పరిశోధనలు వెల్లడి

న్యూఢిల్లీ,మే19(ఆర్ఎన్ఎ): ఆయుర్వేదానికి చెందిన అశ్వగంధ మొక్క కరోనా వ్యాప్తిని అడ్డుకోవచ్చు. ఈ మొక్క పుప్పొడికి కరోనాను అరికట్టే ఔషధ గుణాలున్నాయని జపాన్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ ఇండస్ట్రియల్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎఐఎన్‌టి) సహకారంతో గుర్తించినట్లు ఐఐటి ఢిల్లీ పరిశోధకులు పేర్కొన్నారు. తమ అధ్యయనాన్ని జర్నల్ బయోమోలిక్యులర్ స్ట్రక్చర్ అండ్ డైనమిక్స్‌లో ప్రచురించడానికి అంగీకరించారని డిఎల్ఎల్ఇబి (డిబిటి-ఎఐఎన్‌టి) ఇంటర్నేషనల్ లాబొరేటరీ ఫర్ అడ్వాన్స్ బయోమెడిసన్)కు చెందిన ప్రొఫెసర్ డి. సుందర్ నేతృత్వంలోని పరిశోధకులు అన్నారు. త్వరలో ప్రచురించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. వైరస్ వ్యాప్తిలో కీలకంగా పనిచేస్తున్న ప్రధాన ప్రోటీన్‌లను విభజించడానికి ఉపయోగపడే ఎస్-2 ఎంజైమ్‌ను లక్ష్యంగా చేసుకుని పరిశోధనలు చేసినట్లు తెలిపారు. అశ్వగంధ పుప్పొడి నుండి సేకరించిన క్యాపెక్ యాసిడ్ పెంథాల్ ఈస్ట్ పదార్థానికి వైరస్‌తో పోరాడే శక్తి ఉన్నట్ల గుర్తించారు. ఈ మొక్క నుండి సేకరించిన ఔషదం రోగనిరోధక శక్తిని పెంచుతుందని, దీంతో చికిత్స అందించేందుకు అనువుగా ఉంటుందని సుందర్ పేర్కొన్నారు. ఈ అధ్యయనాలను ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన ఇంటర్ డిసిప్లీనరీ టాస్క్‌ఫోర్స్ చొరవ చూపిందని అన్నారు.



ఆటో డ్రైవర్ల ముఖాల్లో విరబూసిన సంతోషం

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలోని ఆటో డ్రైవర్ల ముఖాల్లో సంతోషం విరబూసింది. 55 రోజుల లాక్‌డౌన్ అనంతరం పొట్టకూటి కోసం తమ ఆటోలతో రోడ్లపైకి వచ్చిన డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులు కుటుంబాన్ని పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆటో డ్రైవర్లు తెలిపారు. లాక్‌డౌన్ సడలింపుల్లో భాగంగా నగరంలో ఆటోలు, క్యాబ్‌లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మంగళవారం వేకువజామునే ఆటో డ్రైవర్లు.. తమ ఆటోలతో రోడ్లపైకి వచ్చారు. ఆటో స్టాండింగ్‌లో ఆటోలను నిలిపి ప్రయాణికుల కోసం వేచి చూశారు. రద్దీ ప్రాంతాలైన సికింద్రాబాద్, మోహిదీపట్నం, హైటెక్‌సిటీ, ఉప్పల్, చాంద్రాయణగుట్ట, సంతోష్‌నగర్, అలియాబాద్, లాల్‌దర్వాజ ప్రాంతాల్లో ఆటోలు అధికంగా కనిపించాయి. ఒక ఆటలో ఇద్దరికి మాత్రమే అనుమతిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అలియాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ మసూద్ మాట్లాడుతూ.. తాను చాలా సంతోషంగా ఉన్నాను. ఎట్టకేలకు తన ఆటో రోడ్డుపైకి వచ్చింది. లాక్‌డౌన్ సడలింపుల్లో భాగంగా ఆటోలకు అనుమతివ్వడం సంతోషాన్ని ఇచ్చింది. నిన్న రాత్రి ఆటోలకు అనుమతిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించగానే ఊపిరి పీల్చుకున్నాను. తక్షణమే తన ఆటోను నీటితో శుభ్రం చేసుకున్నాను. వేకువజాము నుంచి ఉదయం 9 గంటల వరకే రూ. 200 సంపాదించాను అని మసూద్ తెలిపాడు.

కరోనాపై సకాలంలో స్పందించని ప్రభుత్వాలు

ప్రజలు ఇబ్బందులకు వారిదే బాధ్యత: భట్టి

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సరైన సమయంలో స్పందించి ఉంటే కరోనాతో ప్రజలు ఇబ్బంది పడవలసి వచ్చేది కాదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వలస కార్మికులు, చిరు వ్యాపారుల గురించి ఆలోచించకుండా లాక్‌డౌన్ విధించారని వాపోయారు. లాక్‌డౌన్ విధించిన అనంతరం 20 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారని... వలస కార్మికుల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల

రైతులకు అన్యాయం జరిగితే అడగొద్దా?

ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగితే ఎందుకు ప్రశ్నిస్తాం: పొన్నం

కరీంనగర్,మే19(నేటినిజం ప్రతినిది): రైస్ మిల్లర్లు ఎన్ని అక్రమాలు చేస్తున్న రైతులకు ఎంత అన్యాయం జరిగినా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ముఖ్యంత్రి కళ్లు, ముక్కు, నోరు, చెవులు ముసుకొకుండా ఇంటలిజెన్స్ ద్వారా నివేదిక తెప్పించుకుని రైతులకు జరుగుతున్న అన్యాయం గమనించి రైతులకు న్యాయం చేయాలని పొన్నం కోరారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నలుగురు మంత్రులు రైస్ మిల్లర్లకు మద్దతు తెలపడం తప్ప రైతులకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తుంటే జీవో 67 తీసి తిరగడానికి వీలు లేకుండా చేసి కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లాలో 100 శాతం ధాన్యం సేకరణ జరిగితే కరీంనగర్ జిల్లా కనీసం సగం కూడా జరగలేదని తెలిపారు. రైతాంగానికి క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్ల ఇబ్బందుల గురించి ప్రతిపక్ష పార్టీగా మేము పర్యవేక్షిస్తుంటే మాపై బురద జల్లడం ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. ఇకపోతే లాక్‌డౌన్‌తో నష్టపోయిన వారికి నేరుగా లబ్ది చేకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా వైరస్ ముసుగులో కేంద్రప్రభుత్వం అన్నిరంగాలను ప్రైవేటీకరించేందుకు యత్నిస్తోందని పొన్నం మండిపడ్డారు.

ఈ సమయంలో కార్మికుల పని సమయాన్ని పెంచేందుకు ప్రయత్నం జరుగుతోందని, ఇది కార్మిక హక్కులను కాలరాయడమేననన్నారు. అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రం యత్నిస్తోందని, దీనిపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కోరారు. లాక్‌డౌన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న అనేక వర్గాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ముందుంటుందని అన్నారు.

అభివృద్ధి ప్రదాతలు చెన్నమనేని వంశీయులు

-చెన్నమనేని అరుణ్ కు జన్మదిన శుభాకాంక్షలు..

వేములవాడ,మే19(నేటినిజం ప్రతినిధి):వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల సుఖ సంతోషాలను ఎల్లప్పుడూ కోరుకునే చెన్నమనేని వంశీయులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామిని వేడుకుందాం అని వేములవాడ మున్సిపల్ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి రాజు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కుమారుడు చెన్నమనేని అరుణ్ జన్మదిన సందర్భంగా వారికి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిరాజు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న చెన్నమనేని వంశీయులు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.అలాగే ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కుమారుడు అరుణ్ కు జెడ్పిటిసి మ్యాకల రవి ,ఎంపిపి బుర్ర వజ్రమ్మ బాబు , సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ శర్మ ,కౌన్సిలర్లు సిరిగిరి రామచంద్రం , యాచమనేని శ్రీనివాసరావు ,నిమ్మశెట్టి విజయ్ ,కుమ్మరి శిరీష ,ఇప్ప పుల్ల అజయ్ ,నరాల శేఖర్ ,కొండ పావని ,కొండ శ్రీలత ,శంకర్ ,కందుల శ్రీలత నరాల శేఖర్ , మారం కుమార్ టీఆర్ఎస్ నాయకులు కొండ దేవయ్య , పొలాస నరేందర్ ,ఏనుగు మనోహర్ రెడ్డి ,సలీం , పీర్ ముహమ్మద్ ,అన్నారం శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు

లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి

వేములవాడ,మే19(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన మానువాడ సింగిల్ విండో కార్యదర్శి తోట లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు టీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు .లక్ష్మణ్ గత మూడు రోజుల క్రితం వడదెబ్బతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకుని ఆయన వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు .వీరితో పాటు సింగిల్ విండో సొసైటీ అధికారులు , టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

అనుభవం లేని నేత వల్లనే అమెరికాకు నష్టం

కరోనాను జయించడంలో విఫలం అయ్యాం

ఆయుధ,ఆర్థిక సంపత్తి ఉన్నా ఆదుకోలేకపోయింది

ట్రంప్ తీరుపై మండిపడ్డ నల్లజాతి నేత జాక్సన్

వాషింగ్టన్,మే19(ఆర్ఎన్ఎ): ఆయుధసంపత్తి,ఆర్థిక ప్రగతి ఉన్నా అనుభవం లేని నేత కారణంగా తీవ్రంగా నష్టపోయిందని నల్లజాతీయుల హక్కుల కార్యకర్త జెస్సీ జాక్సన్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. ఇవేవీ అగ్రరాజ్యాన్ని కరోనా నుంచి కాపాడలేకపోయాయని అమెరికా చరిత్రలో మొట్టమొదటిసారిగా రాజకీయ, సైనిక అనుభవం లేని వ్యక్తి అధ్యక్షుడు కావడం వల్ల దారుణమైన దుస్థితి దాపురించిందని పరోక్షంగా ట్రంప్‌పై విరుచుకు పడ్డారు. గోల్ఫ్ ఆడడం, ర్యాలీల్లో పాల్గొనడానికి బదులు తగిన చర్యలు చేపడితే పరిస్థితి ఇంతదాకా వచ్చేది కాదని అన్నారు. రెండు సార్లు అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన జాక్సన్ .. అమెరికా బోలెడు సంపద పోగేసుకున్నా.. సైనికశక్తిని అనూహ్య స్థాయికి పెంచుకునా కరోనా నుంచి మాత్రం బయటపడలేక పోయిందన్నారు. వైరస్ వేసవి వాతావరణంలో గల్లంతై పోతుందని కబుర్లు చెపుతూ ఆరువారాల సమయాన్ని వృధా చేశారని దుయ్యబట్టారు. జార్జి బుష్, బరాక్ ఒబామాలు రూపొందించిన వైద్యపరీక్షల వ్యవస్థను ట్రంప్ పట్టించుకోలేదని, రాబోయే ముప్పుపై తగినంత శ్రద్ధ పెట్టలేదని జాక్సన్ ధ్వజమెత్తారు. సకాలంలో చర్యలు తీసుకోకుండా వేలాది మంది మరణానికి కారకుడయ్యారని అన్నారు. ముప్పు ముదిరేసరికి మనవద్ద వెంటిలేటర్లు, రెస్పిరేటర్ల వంటి సాధన సంపత్తి తగినంతగా లేకపోయింది. ఆర్థిక, సైనిక పోరాటాలకే మనం సన్నద్ధంగా ఉన్నాం. కానీ ఈ వైరస్ పై పోరాటంలో అవేవీ పనికిరావు. ఈ పోరాటం పూర్తిగా వేరే అని జాక్సన్ అన్నారు. ట్రంప్ మీడియా సమావేశాలను కూడా ఆయన తీవ్రంగా విమర్శించారు.పారిశుధ్య ద్రవాలను ఇంజెక్షన్ చేసుకోవాలని చెప్పడాన్ని జాక్సన్ ఈ సందర్భంగా గుర్తు చేసారు. కరోనా సంక్షోభంలో పేదలను పట్టించుకోవడం లేదని, సంపన్నులు తమ కోటల్లాంటి నివాసాల్లో క్షేమంగా ఉన్నామని అనుకుంటే పొరబాటేనని చెప్పారు. బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్‌కు, యువరాజు చార్లెస్‌కు, ఇంకా ఎందరెదరో ప్రముఖులకు కరోనా సోకడాన్ని గుర్తు చేశారు. జైళ్లల్లో ఉన్న 22 లక్షల ఖైదీలకు పరీక్షలు జరపాలని కోరుతూ ఆయన ఇదివరకే రెండుసార్లు అధ్యక్షుడు ట్రంప్‌కు లేఖలు రాశారు. ఖైదీలకు వైరస్ ఉంటే జైళ్ల సిబ్బంది ద్వారా బయటకు వైరస్ పాకుతుందని జాక్సన్ హెచ్చరించారు.

జిల్లాలో మరోమారు పత్తికి ప్రోత్సాహం

కందిపంటకు కూడా అవకాశాలు మెండు

వరి తగ్గించేలా రైతులకు సూచనలు

ఆదిలాబాద్,మే19(ఆర్ఎన్ఎ): ఈ ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10 లక్షల ఎకరాలకుపైగా పత్తి సాగవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధాన ప్రాజెక్టులైన ఎస్సారెస్పీ, కడెం, సదర్మాట్, కుమ్రం భీం గూడెం ఎత్తిపోతలు, స్వర్ణ ప్రాజెక్టు కింద ఆయకట్టు ప్రాంతంలో వరి సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నారు. మిగతా చెరువుల కింద కూడా సాగు చేసేలా చూస్తున్నారు.

బోరుబావుల కింద సాధ్యమైనంత వరి సాగు తగ్గించి పత్తి పంట వేసేలా ప్రోత్సహిస్తున్నారు. మరోవైపు కందులను పెద్ద మొత్తంలో సాగు చేసేలా చూస్తున్నారు. సిఎంతో అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో ఇదే విషయం స్పష్టమయ్యింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది 2.25 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా.. 55 లక్షల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. సాధ్యమైనంత వరి సాగు తగ్గించి పత్తి, కందులను సాగు చేసేలా ప్రోత్సహించనున్నారు. మరోవైపు నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా సోయా సాగు చేస్తారు. ఈసారి లాక్‌డౌన్ వల్ల సోయా సాగుకు ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరి, సోయా, మక్కజొన్న తగ్గించి పత్తి, కందులు, ఇతర పప్పు దినుసుల సాగుకు ప్రోత్సహిస్తున్నారు. ఇకపత్తి విషయానికి వస్తే నిర్మల్ జిల్లాలో 1.50 లక్షల ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 4 లక్షలు, ఆసిఫాబాద్ జిల్లాలో 2.85 లక్షలు, మంచిర్యాల జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేసే అవకాశం ఉంది. వరి పంటకు నీరు అధికంగా అవసరమవుతోంది. అదే నీటిని పత్తికి వినియోగిస్తే దిగుబడి అధికంగా వస్తుందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది పత్తి సాగును ప్రోత్సహించాలని వ్యవసాయశాఖ భావిస్తోంది. ఇందులో భాగంగా మరో 2 లక్షల ఎకరాల్లో పెరిగే అవకాశం ఉంది. పత్తి సాగుకు నీటి వనరులుంటే దిగుబడి 50 నుంచి 100 శాతం పెరుగుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మరోవైపు పత్తిని డిసెంబర్ నాటికి తీసేస్తే.. నువ్వులు, ఆవాలు, కుసుమలు, శనిగలు సాగు చేసుకోవచ్చు. ఈ పత్తిని డిసెంబర్‌లో తీసేసి పశువులకు తినిపించి దున్నేసుకుంటే గులాబీ పురుగు బెడద ఉండదని, పత్తి వేసిన 45 నుంచి 50 రోజుల్లో గులాబీ పురుగు రాకుండా సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని, రసాయన మందులు పిచికారీ చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాగా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9.79 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. 52 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 3.75 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. 18 లక్షల క్వింటాళు ్ల, మంచిర్యాల జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో 13 లక్షల క్వింటాళ్లు, ఆసిఫాబాద్ జిల్లాలో 2.75 లక్షల ఎకరాలకు 12లక్షల క్వింటాళ్లు, నిర్మల్ జిల్లాలో 1.45 లక్షల ఎకరాల్లో 9 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. బహిరంగ మార్కెట్లో పత్తి క్వింటాలుకు సీసీఐ రూ.5,450 చొప్పున క్వింటాలుకు మద్దతు ధర చెల్లిస్తోంది. బహిరంగ మార్కెట్లో రూ.4500 నుంచి రూ.5,000 వరకు క్వింటాలుకు చెల్లిస్తున్నారు. కొన్నిసార్లు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరుగడంతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో గతంలో అనేకమార్లు పత్తిని పండించారు.

డిమాండ్ ఉన్న పంటలనే వేయాలి

రైతులు తమ తలరాతను వారే రాసుకోవాలి

అందరూ వరిపండిస్తే కొనుగోళ్లు అసాధ్యం

తెలంగాణ సన్నాలను పండిస్తే మంచి ధరలు

నియంత్రిత పంటలపై సిఎం కెసిఆర్ వివరణ

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): ఏ పంటను ఎలా..ఎప్పుడు పండించాలనేది ప్రభుత్వమే చెబుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. వరిలో ఏయే రకాలు వేస్తే లాభమో అవి మాత్రమే వేయాలని రైతులను కోరారు. రైతులు తమ తలరాతను తామే రాసుకోవాలని అన్నారు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడంతో పాటు డిమాండ్ రావాలన్నదే తమ లక్ష్యమన్నారు. వర్షాకాలంలో మక్క పంట వేయవద్దు..బదులుగా కందులు వేయాలని సూచించారు. 'తెలంగాణ సోనాకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉంది. తెలంగాణ సోనాకు షుగర్ ఫ్రీ రైస్ అని పేరుంది. యాసంగిలో మక్కలు పండించాలి. సన్న రకాల్లో తెలంగాణ సోనా మంచిదన్నారు. వ్యవసాయం లో ఎవరు ఏ పంట వేయాలన్నదానిపై అధికారులు, కలెక్టర్లతో సిఎం కెసిఆర్ సమీక్షించారు. ఇందులో భాగంగా సూచించిన పంటలనే వేద్దాం అని అన్నారు. 40 లక్షల ఎకరాల్లో వరి పంటలు వేద్దాం. 2 లక్షల ఎకరాల్లో కూరగాయలు పండించాలి. నిజామాబాద్, జగిత్యాలలో పసుపు పంట వేసుకోవచ్చు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో సోయాబిన్ వేసుకోవచ్చు. వరి పంటలో తెలంగాణ సోనా రకం పండించాలి. 10లక్షల ఎకరాల్లో పండించాలని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం చెప్పే పంటలు రైతులతో వేయించే బాధ్యత కలెక్టర్లదే. త్వరలో జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహిస్తాం. ప్రస్తుతం 25 లక్షల టన్నుల గోదాంలు అందుబాటులో ఉన్నాయి. త్వరలో న్యూస్ ఛానల్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడుతా. తెలంగాణ పంటలన్నీ హాట్‌కేకుల్లా అమ్ముడయ్యే రోజు రావాలని' సీఎం కేసీఆర్ కోరారు. రైతులకు ఉచిత నీటి సరఫరా ఒక్క తెలంగాణలోనే ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. కొన్ని రకాల అరుదైన పండ్లకు తెలంగాణ కేంద్రంగా ఉందని తెలిపారు. తెలంగాణ అవతరించాక దేశ చరిత్రలో లేనివిధంగా రైతు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో అమలు చేసే పథకాలను అందరూ అనుసరిస్తున్నారని సీఎం తెలిపారు. 'నీటిపారుదల ప్రాజెక్టుల ఫలాలు మనం చూస్తున్నాం. 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ తెలంగాణలో ఉంది. వేలాది పాడిపశువులు పంపిణీ చేసి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. అధునాతన పద్ధతుల్లో పంటలు పండించేందుకు విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టాం. 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణదే. రైతాంగం నియంత్రిత విధానంలో వ్యవసాయం చేయాలి. తెలంగాణలో కాటన్ పంటకు అద్భుతమైన భవిష్యత్ ఉంది. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలే వేయాలన్నారు. 70 లక్షల ఎకరాల్లో పత్తిపంటను పండించాలి. గతంలో 53 లక్షల ఎకరాల్లో పత్తి పండించారు..ఈసారి 70 లక్షల ఎకరాల్లో వేయాలి. ప్రభుత్వం చెప్పినట్లు పంటలు వేసి మంచి ధరను రైతు పొందాలి. వ్యవసాయంలో మనం అన్ని రికార్డులను బద్దలుకొడుతున్నాం. పాలిహౌజ్, గ్రీన్‌హౌజ్ కల్టివేషన్‌కు సబ్సిడీలు ఇస్తున్నామని సీఎం వివరించారు. మీడియా సమావేశంలో మంత్రులు ఈటెల రాజేందర్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్యాకేజీపై రాజకీయ విమర్శలా?

లాక్‌డౌన్ వేళా రాజకీయాలేనా

కెసిఆర్ భాష తీరు అభ్యంతరకరం

విమర్శలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,మే19(ఆర్ఎన్ఎ): కరోనా సమయంలో ఓటు బ్యాంక్ రాజకీయాలు అవసరమా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీపై సిఎం కెసిఆర్ మాట్లాడిన తీరుపై ఆయన మండిపడ్డారు. అంతర్జాతీయ మీడియా ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం విమర్శిస్తున్నారని, ఆయన భాష సరిగా లేదని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రెండు నాల్కల ధోరణి ఎందుకు అవలంబిస్తున్నారంటూ కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. దేశం మోదీ వెంట నడుస్తుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. మంగళవారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..కేంద్రం అద్భుతమైన ప్యాకేజీ ప్రకటించింది. రూ. 20లక్షల కోట్ల ప్యాకేజీలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు లబ్ది జరగదని భావిస్తున్నారా అని అన్నారు. ఎఫ్ఆర్‌బీఎమ్ పరిధిని 3నుంచి 5 శాతానికి పెంచాం. ఎఫ్ఆర్‌బీఎమ్ సంస్కరణల్లో లోపాలు ఏమున్నాయో కేసీఆర్ చెప్పాలి. రాష్ట్రాల వాటా అని గతంలో కేసీఆర్ మంత్రిగా పనిచేసినప్పుడు ఎందుకు చెప్పలేదు. వన్ నేషన్ వన్ గ్రిడ్ ద్వారా సంస్కరణలు చేపట్టాం. కేసీఆర్ చెప్పినట్లు పంటలు వేయకపోతే రైతుబంధు పథకం వర్తించదా?. అని ప్రశ్నించారు. పంటల సాగు విషయంలో మీ విధానాలను వ్యతిరేకిస్తున్నామా?. మూసపద్ధతిలో పాలన ఉండకూడదని ప్రధాని మోదీ భావిస్తున్నారు. తెలంగాణ నుంచి పొట్టచేతపట్టుకుని గల్ఫ్ దేశాలకు వలసలు పోతున్నారు. రాష్ట్రాల నుంచి వలసలు వెళ్లకుండా మార్పు జరగకూడదా?. పాలనలో సంస్కరణలు, విదేశీ పెట్టుబడులు రాకపోతే ఎలా?. సంస్కరణలు గిట్టుబాటు ధరల కోసం చేశారేమో? కేంద్రం నిధులుండి ఇవ్వకపోతే విమర్శించాలి. ఉపాధి హామీ పనుల నిధులు మిషన్ కాకతీయకు ఖర్చుపెట్టలేదా అని ప్రశ్నించారు.

కేసీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు. కేసీఆర్ భాష అభ్యంతరకరంగా ఉందన్నారు. మోదీ వెనుక దేశమంతా ఉందని న్యూయార్క్‌టైమ్స్ సహా.. 50 అంతర్జాతీయ పత్రికలు ప్రచురించాయన్న సంగతి కేసీఆర్ తెలుసుకోవాలన్నారు. అడ్రస్ లేనివాళ్లు చెబితే ప్రధానిని విమర్శించడం కేసీఆర్‌కు తగదని చెప్పారు. కష్టకాలంలో ఓటు బ్యాంక్ రాజకీయాలు సరికాదన్నారు. 20 లక్షల కోట్ల ప్యాకేజీలో తెలంగాణ ప్రజలకు లబ్ది జరగదా? అని ప్రశ్నించారు. ఉన్నంతలో కేంద్రం అద్భుతంగా ప్యాకేజీ ప్రకటించిందని కితాబు ఇచ్చారు. తెలంగాణ నవా దేశంలో చాలా ప్రాంతాల్లో ఎందుకు ఉపాధి కోసం వలసపోతున్నారని అడిగారు. వలస కార్మికుల సమస్య ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో తీసుకొస్తున్న పంటల విధానాన్ని కేంద్రం వ్యతిరేకించడం లేదన్నారు. కానీ కేంద్రం తీసుకొస్తున్న సంస్కరణలు మాత్రమే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? అని కిషన్‌రెడ్డి నిలదీశారు.

80కోట్ల మంది పేదలకు 5 కేజీల చొప్పున కేంద్రం ఉచిత బియ్యం అందజేశాం. రైతులు, పేద మహిళల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేశాం. పెన్షన్లు, ఈపీఎఫ్, భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే సాయం కనిపించడం లేదా?, దేశంలో ఉపాధి పనులు దినాలు పెంచాం. ఉపాధి నిధులతో తెలంగాణలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేదా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఇవన్నీ మరచిపోయి కేవలం విమర్శలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

ఉమ్మడి రాష్ట్రంలో కేటాయింపుల మేరకే ప్రాజెక్టులు

గోదావరిలో మిగులు జలాలు వాడుకుంటే అభ్యంతరం లేదు: కెసిఆర్

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): ఉమ్మడి రాష్ట్రంలో కేటాయింపుల మేరకే ప్రాజెక్ట్‌లు కట్టుకున్నామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. పోతిరెడ్డిపాడుపై సమయం వచ్చినప్పుడు స్పందిస్తాని సీఎం కేసీఆర్ అన్నారు. నీటి వాటాలపై మాకు స్పష్టమైన అవగాహన ఉంది. మాకున్న వాటా మేరకు నీళ్లను వాడుకుంటున్నామని సీఎం చెప్పారు. పోతిరెడ్డిపాడుపై పోరాడిన చరిత్ర తమదన్నారు. ప్రగతిభవన్ల్ఓ మీడియాతో మాట్లాడుతూ గోదావరి మిగులు జలాలు ఎవరు వాడుకున్నా అభ్యంతరం లేదని,అ యితే తెలంగాణ ప్రజలకు భంగం కలిగితే మాత్రం ఊరుకునేది లేదన్నారు. రాయలసీమ గోదవరి మిగులు జలాలు వాడుకోవచ్చన్నారు. కృష్ణా జలాల విషయంలో మాత్రం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. చట్టం పరిధిలో మా ప్రజలకు న్యాయం చేస్తామని సీఎం చెప్పారు. బాబ్లీపై పంచాయతీ పెట్టి ఏం సాధించారని టిడిపి నేతలను ఉద్దేశించి అన్నారు. పోతిరెడ్డి పాడు గురించి ఎవరు కొట్లాడారో ప్రజలకు తెలుసని వివాదాలకు పోకుండా సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. ఇరు రాష్ట్రాలర మధ్య ఎలాంటి విభేదాలులేవన్నారు. విపక్షాల గోలలో అర్థం లేదన్నారు.

28న టిటిడి పాలకమండలి భేటీ

భక్తులకు అనుమతులపై నిర్ణయం

తిరుమల,మే19(ఆర్ఎన్ఎ): భక్తులను శ్రీవారి దర్శనానికి సామాజిక దూరంతో అనుమతించాలని, సంఖ్యను దాదాపుగా కుదించేందుకు టీటీడీ ప్రణాళికలను సిద్ధం చేసింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈ నెల 28న టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించి దర్శనాలకు సంబంధించి విధి విధానాలతో కూడిన నిర్ణయాన్ని తీసుకోన ుంది. ఈ మేరకు తిరుమల శ్రీవారి దర్శన ఏర్పాట్లుపై టీటీడీ యంత్రాంగం తీవ్ర కసరత్తు చేస్తోంది. లాక్‌డౌన్ తరువాత శ్రీవారి దర్శనానికి భక్తులను ఏ విధంగా అనుమతించాలనే దానిపై లోతైన కసరత్తు చేస్తున్నారు. శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతించే విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం కోసం ఎదురు చూస్తున్న టీటీడీ ఇందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లుకు పూనుకుంది.

ఈ విధి విధానాలతో ప్రయోగాత్మకంగా టీటీడీ ఉద్యోగులతో మొదలు ఎట్టేందుకు అధికార యంత్రాంగం నిర్ణయించింది. గంటకు 500 మంది చొప్పున దర్శనానికి అనుమతించనున్నారు. తర్వాత తిరుమల, తిరుపతిలో ఉన్న స్థానికులను 10 నుంచి 15 రోజులు పాటు దర్శనానికి అనుమతించేందుకు సాధ్యాసాధ్యాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతి రోజూ స్వామివారికి నిత్య కైంకర్యాల సమయం మినహాయిస్తే 14 గంటలు స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించే వెసులుబాటు ఉంది. ఈ నేపథ్యంలో ప్రతి రోజూ దర్శనానికి అనుమతించే భక్తులు సంఖ్యను 7 వేలకు పరిమితం చేయనున్నారు. ప్రయోగాత్మాక పరిశీలన పూర్తయ్యాక స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించే అవకాశం కల్పిస్తోంది. శ్రీవారి దర్శనానికి భక్తులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినపక్షంలో టీటీడీ వారికి అవసరమైన దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో కేటాయించ నున్నారు. ఇందుకు సంబంధించిన స్లాట్ల విధానాలను కూడా అధికారులు సిద్ధం చేశారు. సర్వదర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్ లైన్ ద్వారా కేటాయించి టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే అలిపిరి వద్ద అనుమతించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అలిపిరి, నడకమార్గంలో భక్తులను క్షుణంగా తనిఖి చేసిన అనంతరమే దర్శనానికి అనుమతిస్తారు. ప్రతి భక్తుడినీ ధర్మల్ స్కానింగ్ చేయడంతో పాటు శానిటైజేషన్ చేయనున్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా మాస్కులు, గ్లౌజులు ధరించేలా నిబంధనలు అమలు చేయనున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, రిసెప్షన్ కేంద్రాలలో 50 ఏళ్ల లోపు ఉద్యోగులను డిప్యూటేషన్‌పై నియమించాలని ప్రతిపాదనలను సిద్ధం చేశారు. తిరుమలలో వ్యాపారస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలను టీటీడీ నిర్దేశించనుంది. ఈ నెల 28న నిర్వహించనున్న టీటీడీ పాలకమండలి సమావేశం అనంతరం అధికారికంగా నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.

మధ్యప్రదేశ్‌లో టెన్త్ పరీక్షలు రద్దు

భోపాల్,మే19(ఆర్ఎన్ఎ): పదో తరగతి పరీక్షలకు సంబంధించి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కరోనా సంక్షోభం నేపథ్యంలో మిగిలిన పదో తరగతి పరీక్షలను రద్దు చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఇదివరకు నిర్వహించిన పరీక్షల ఆధారంగా పదో తరగతి మెరిట్ జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. రద్దైన పరీక్షలకు సంబంధించి 'పాస్' రిమార్క్‌తో విద్యార్థులను పైతరగతులకు ప్రమోట్ చేయనున్నట్టు చెప్పారు. మార్చి 19 నుంచి లాక్‌డౌన్ ముగిసేవరకు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుంచి కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని ఆదేశించారు. మరోవైపు మిగిలిపోయిన ఇంటర్ పరీక్షలను మాత్రం జూన్ 8 నుంచి జూన్ 16 మధ్యలో నిర్వహించాలని మధ్యప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్ణయం తీసుకుంది. కాగా, మధ్యప్రదేశ్‌లో మార్చి 3 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం కొన్ని పరీక్షలు నిర్వహించిన తర్వాత.. కరోనా లాక్‌డౌన్‌తో మరికొన్ని పరీక్షలు వాయిదా పడ్డాయి.-------

వలసకూలీలపై ప్రత్యేక దృష్టి

క్వారంటైన్‌కు తరలిస్తున్న అధికారులు

కర్నూలు,మే19(ఆర్ఎన్ఎ): కరోనా కంట్రోల్ అయినా జిల్లా అధికార యంత్రాంగం అన్ని రోణ చర్యలు తీసుకుంటున్నది. వలస కూలీలను ప్రభుత్వమే స్వస్థలాలకు తీసుకొస్తుండడంతో వారిని ముందుగా క్వారంటైన్లకు తరలించి.. కరోనా పరీక్షల్లో నెగిటివ్ వచ్చిన తరువాతే ఇళ్లకు పంపుతున్నారు. అయితే.. కొందరు అనధికారికంగా ఇతర రాష్ట్రాలు జిల్లాల నుంచి వస్తున్నారు. వీరు ఎలాంటి పరీక్షలు చేయించుకోకుండానే నేరుగా వస్తుండడంతో అధికారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వీరు ఇప్పటికే కరోనా బారిన పడి ఉంటే వ్యాప్తి పెరిగే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లోకి గానీ, పట్టణాల్లోకి గానీ

బార్బర్ షాపులకు భలే గిరాకీ

హైదరాబాద్, మే 19 : ఈ లాక్‌డౌన్ కాలంలో జుట్టు పెరిగిపోవడంతో.. పురుషులు భలే ఇబ్బంది పడ్డారు. బార్బర్ షాపులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో.. కటింగ్ చేయించుకోలేని పరిస్థితి. షేవింగ్ కూడా చేసుకోలేని వారు.. భారీగా గడ్డం పెంచారు. హెయిర్ సెలూన్ షాపుల ద్వారా కరోనా వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆ షాపులకు అనుమతి ఇవ్వలేదు.

కొంతమంది అయితే తమ నివాసాలకు బార్బర్లను పిలిపించుకుని కటింగ్స్ చేయించుకున్నారు. బార్బర్లు కూడా తెలిసిన వారికే కటింగ్ చేశారు. మరి మిగతా వారి పరిస్థితి ఏంటి? వారంతా హెయిర్ సెలూన్ షాపులు ఎప్పుడు తెరుస్తారా? అని ఆశగా గత 55 రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు.

ఎట్టకేలకు బార్బర్ షాపులు తెరిచేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో జుట్టు భారీగా పెరిగిపోయిన వారు ఊపిరి పీల్చుకున్నారు. హెయిర్ సెలూన్ దుకాణ యజమానులకు కూడా జీవనోపాధి తిరిగి ప్రారంభమైంది. మంగళవారం వేకువజాము నుంచే హైదరాబాద్ నగరంలో బార్బర్ షాపులను తెరిచారు. ఆ షాపుల వద్ద జనాలు భౌతిక దూరం పాటిస్తూ.. ముఖానికి మాస్కులు ధరించి కనిపించారు.

ఫలక్‌నూమాలోని ఓ బార్బర్ షాపు యజమాని అంజయ్య మాట్లాడుతూ.. ఈ కరోనా వైరస్ సంక్షోభం నుంచి త్వరగా బయటపడాలని ప్రతి రోజు దేవుణ్ణి ప్రార్థించానని తెలిపాడు. 55 రోజుల తర్వాత షాపు తెరిచాను. కస్టమర్లు వస్తూ ఉన్నారు. భౌతిక దూరం పాటించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో తమ దుకాణంలో ఒకే సీటును సమకూర్చామని చెప్పాడు. మరో సీటును తొలగించినట్లు ఆయన పేర్కొన్నాడు. బెంచి స్థానంలో కుర్చీలను ఏర్పాటు చేశామని అంజయ్య తెలిపాడు.

మొత్తానికి లాక్‌డౌన్ సడలింపుల్లో భాగంగా బార్బర్ షాపులను తెరిచేందుకు అనుమతివ్వడంతో.. ఆ దుకాణ యజమానులకు భారీ ఊరట లభించింది. రోజు వచ్చే డబ్బులతోనే కుటుంబాన్ని పోషించే బార్బర్ దుకాణ యజమానుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది.

తెలంగాణలో అదుపులో కరోనా

అధికారులతో మాట్లాడిన మంత్రి ఈటెల

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తి పూర్తిస్థాయిలో అదుపులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. హైదరాబాద్ లో యాక్టివ్ కేసులు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నోడల్ అధికారులు, డాక్టర్లతో మంత్రి స్వయంగా మాట్లాడారు. ఒకే కుటుంబంలో ఎక్కువ మందికి వైరస్ సోకడం వల్లనే రాష్ట్రంలో ఎక్కువ కేసులు నమోదుఅవుతున్నాయన్నారు. ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారమే వీరందరికీ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. తాజాగా పలు కీలక మార్పులతో ఐసీఎంఆర్ గైడ్ లైన్స్ విడుదల చేసిందని వాటి ప్రకారం డిశ్చార్జ్ పాలసీ, హోమ్ ఐసోలేషన్, డెత్ గైడ్ లైన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని ప్రకటించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ నూతన మార్గనిర్దేశకాల ప్రకారం కరోనా పాజిటివ్ ఉన్న వ్యక్తులను పది రోజుల పాటు చికిత్స అందించిన తరువాత ఎటువంటి పరీక్షలు చేయకుండానే డిశ్చార్జ్ చేయవచ్చని పేర్కొంది. ఇలా డిశ్చార్జ్ అయిన వారిని మరో ఏడు రోజుల పాటు హోమ్ ఐసోలేషన్ లో ఉంచాలని తెలిపింది. ఒక వేల లక్షణాలు ఎక్కువ ఉన్న, ఇతర ధీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాదపడుతున్న పేషంట్లను మాత్రం హాస్పిటల్ లో ఉంచి చికిత్స అందించాలని నిర్దేశిరచినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): నగరంలోని రోడ్డు ప్రమాదం జరిగింది. లాక్ డౌన్ సడలింపుల నేపథ్యంలో భారీగా వాహనాలు రోడ్డుపైకి వస్తున్నాయి. ఈ క్రమంలో ఖైరతాబాద్ చౌరస్తా వద్ద ఓ లారీ స్కూటీని ఢీకొట్టింది. దీంతో స్కూటీపై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టనున్నట్లు తెల్పిపారు.

పంటల విధానంలో మార్పులు మంచికే

ప్రభుత్వ సూచనలు పాటిస్తే రైతులకే మేలు

రైతులను చైతన్యం చేస్తామన్న ఎమ్మెల్యే పెద్ది

వరంగల్ రూరల్,మే19(ఆర్ఎన్ఎ): ఆలస్యంగా పంట చేతికి వచ్చిన రైతులు అధైర్య పడొద్దని, మరో నెల వరకు కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో నిర్వహిస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించేలా అవగా హన కల్పించాలని కోరారు. నియంత్రిత పంటల కోసం సిఎం సూచించిన మేరకు రైతులు సన్నద్ధం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు సంఘటితం కావాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించ,ఇన మేరకుముందుకు రావాలన్నారు. రైతులకు అన్ని విధాలా అండగా ఉంటున్నామని అన్నారు. రాష్ట్రంలో వానకాలంలో మొక్కజొన్నను పండిస్తే తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయని హెచ్చరించారు. వరిలో సన్నరకాలు పండిస్తే ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో డిమాండ్ ఉంటుందన్నారు.

ఈ నేపథ్యంలో సీఎం నిర్ణయించిన నియంత్రిత సేద్యంపై రైతులు సానుకూలంగా ఉండాలన్నారు. వరి పండించే రైతులు సన్నాలను వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మొక్కజొన్న సాగులో నష్టాలు వచ్చే అవకాశాలున్నందున పత్తి, ప్రత్యామ్నాయ పంటల వైపు ఆలోచన చేస్తున్నారని అన్నారు. తాము కూడా రైతులను చైతన్యం చేస్తామని అన్నారు.

ప్రభుత్వం సూచించిన పంటలు వేసే రైతుల వెంటే ప్రభుత్వం ఉంటుందని సీఎం భరోసా ఇవ్వడం, ప్రతి రైతుకూ రైతుబంధు ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నీటి సౌలభ్యం ఉన్న చోట పత్తి పంటకు ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు పొలాలకు తరలించుకునేలా రెవెన్యూ అధికారులు సహకరించాలని ఆదేశించడంతో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణకు భవిష్యత్ వ్యవసాయ రంగమే అనే పేరు వచ్చేలా బలోపేతం చేస్తామని అన్నారు.

వరి, మక్క రైతులు కంది, పత్తి వైపు మరలేలా అవగా హన కల్పించాలని అధికారులు నిర్ణయించారు.

నర్సంపేట వ్యవసాయ డివిజన్‌లో 12 వేల ఎకరాల్లో మిర్చి పంటను రైతులు సాగు చేశారు. దాదాపు 2 వేల ఎకరాల్లో చపాట రకం మిర్చి సాగైంది. ఈసారి అత్యధికంగా 27,500 మెట్రిక్ టన్నుల మక్కల దిగుబడి వచ్చింది. మిర్చి పంట సాగు వివరాలు తెలుసుకున్న సీఎం కేసీఆర్.. నర్సంపేటను మోడల్‌గా తీసుకోవాలని ఇతర జిల్లాల అధికారులకు సూచించారు. జిల్లాలో ఏ పంట ఎంత వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తది. రైతులకు అవసరమయ్యే విత్తన వడ్లను సైతం ప్రభుత్వమే సరఫరా చేస్తుంది కనుక అందరూ అనుసరించాలని పెద్ది సూచించారు.

రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు

భౌతిక దూరం పాటించేలా చర్యలు
పలుచోట్ల ఆసక్తి చూపని ప్రజలు
క్యాబ్‌లు,ఆటోలతో నగరంలో మళ్లీ కళ

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో లాక్‌డౌన్ నిబంధనలను సడలించడంతో మంగళవారం ఉదయమే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కాయి. అలాగే క్యాబ్‌లు, ఆటోలు కూడా బయలుదేరాయి. అయితే వెంటనే ప్రజలు రవాణా వ్యయస్థను ఉపయోగించుకునేందుకు ముందుకు రాలేదు. ఇవన్నీ అలవాటు పడడానికి మరో వారం రోజులు పడుతుందని డ్రైవర్లు అంటున్నారు. కరోనా లాక్‌డౌన్‌తో నిలిచిన ఆర్టీసీ సర్వీసులు... సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ప్రారంభమయ్యాయి. దాదాపు 58 రోజుల తర్వాత ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కాయి. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు రోడ్లపై పరుగులు పెడుతున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో శానిటైజ్ చేసిన అనంతరంర అధికారులు సర్వీసులను ప్రారంభించారు. కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి సీఎం కేసీఆర్ మార్చి 22న లాక్‌డౌన్ ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయి. అయితే తాజాగా హైదరాబాద్ మినహా రాష్ట్ర వ్యాప్తంగా బస్సులు నడపడానికి ప్రభుత్వం అనుమతిందంతో 57 రోజుల తర్వాత బస్సులు రోడ్డెక్కుతున్నాయి. సూర్యాపేట డిపో నుంచి 78 బస్సులను ఆర్టీసీ నడుపుతున్నది. 54 సీటింగ్ కెపాసిటీతో ప్రయాణికులను తీసుకువెళ్లాలని డ్రైవర్ కండక్టర్లకు సూచించారు. శ్రీశైలం మినహా అన్ని రూట్లలో బస్సులు నడపాలని డిపో అధికారులు నిర్ణయించారు. నల్లగొండ రీజియన్‌లో 400 బస్సులు రోడ్డెక్కాయి. నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం నుంచి వచ్చే బస్సులు హయత్‌నగర్ వరకు రానున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ లోని తొమ్మిది డిపోల నుంచి 761 బస్సులు రోడ్డెక్కనున్నాయి. మహబూబ్ నగర్ డిపో బస్సులు ఆరాంఘర్ వరకు రానున్నాయి. కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ డిపోల బస్సులు పహాడీషరీఫ్ వరకు వస్తాయి. అంతర్రాష్ట్ర బస్సులు నడపడానికి అనుమతి లేకపోవడంతో ఆ సర్వీసులను ఇతర రూట్లలో తిప్పాలని అధికారులు నిర్ణయించారు. అయితే అంతర్రాష్ట్ర రూట్లలో రద్దీని బట్టి రాష్ట్ర సరిహద్దు చివరి బస్టాండ్ వరకు బస్సులు నడపనున్నారు. చాలా రోజుల తర్వాత జిల్లాలోని అందోల్ మండలం జోగిపేట ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ బస్సులు కనిపిస్తున్నాయి. లాక్‌డౌన్‌లో భాగంగా దాదాపు రెండు నెలల సమయం తర్వాత ఆర్టీసీ బస్సులు రో÷-డడెక్కాయి. కాగా కరోనా భయంతో బస్సు ప్రయాణానికి ప్ర1జలు అంతగా ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది. ప్రయాణానికి బస్సులు సిద్ధంగా ఉన్నా ప్రయాణికులు లేక ప్రయాణ ప్రాంగణాలు వెలవెలబోతున్నాయి. చాలా రోజుల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా బస్సులు నేడు రోడ్డెక్కాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో నుంచి బస్సులు రో÷-డడెక్కాయి. కానీ బస్సు ఎక్కేందుకు జనం లేక వెలవెలబోతున్నాయి. ప్రయాణికుల కోసం బస్టాండ్‌లో బస్సు డ్రైవర్ కండక్టర్లు వేచి చూస్తున్నారు. అటు వరంగల్ రూరల్ జిల్లాలోనూ నర్సంపేట డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో నుంచి బస్సులు రో÷-డడెక్కాయి. బస్సు ఎక్కేందుకు జనం లేక బస్సు ప్రాంగణం వెలవెల బోతున్నాయి. సామాజిక దూరం పాటిస్తూ విధులు నిర్వహించాలని డ్రైవర్స్, కండక్టర్లు శానిటేషన్ డిపో మేనేజర్ ఆదేశాలు జారీ చేశారు.

వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

రైతులను బలోపేతం చేస్తుంటే విమర్శలా?
నియంత్రిత పంటల విదానం రైతులకే మేలు
స్పష్టం చేసిన మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,మే19(ఆర్ఎన్ఎ): తెలంగాణలో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. డిమాండ్ ఉన్న పంటలు వేయాలని చెబితే కొందరు తప్పుపట్టడాన్ని మంత్రి విమర్శించారు. రైతుబంధు ఎగవేయడానికి పంటల నియంత్రణ తెచ్చారని కొన్ని పార్టీల వారు చేసిన విమర్శలను మంత్రి తప్పుపట్టారు. అసలు వ్యవసాయంలో మార్పులు లేకుంటే రైతులకు గిట్టుబాటు ఎలా అవుతుందన్నారు. నియంత్రిత విధానంలో వ్యవసాయం చేసేందుకు నెల రోజులుగా వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ మంత్రులు, ప్రొఫెసర్లు, వ్యాపార సంస్థలతో సిఎం కెసిఆర్ సమావేశాలు నిర్వహించాకనే పంటల విధానాన్ని ప్రకటించారని అన్నారు. ఈ ఏడాది కాళేశ్వరం నీళ్లు అందుబాటులోకి రావడం, మెరుగైన వర్షపాతం ఉంటుందనే అంచనాల నేపథ్యంలో మరో 10 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. వర్షాధారంగానే కాకుండా బోర్లు, ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న తరుణంలో అంతా ఒకేరకమైన పంటలు వేస్తే కొనేందుకు ప్రభుత్వం ఎలా ముందుకు వస్తుందని అన్నారు. వర్షాకాలంలో ఏ పంటలు వేయాలి, వేటికి డిమాండ్ ఉందనే అంశంపై ప్రభుత్వం అధ్యయనం చేసి చెబితే తప్పెలా అవుతుందన్నారు. రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల్లో కూరగాయలు సాగవుతుండగా నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో 1.25 లక్షల ఎకరాల్లో పసుపు వేసుకోవచ్చు. డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట ప్రాంతాల్లో రెండున్నర లక్షల ఎకరాల్లో ఎండుమిర్చి సాగుకు అనుమతి ఉంది. సోయాబీన్, బత్తాయి, మామిడి వంటి పండ్ల తోటల సాగు యధావిధిగా ఉంటుందన్న సిఎం కెసిఆర్ సూచనలు పాటించాలన్నారు. ఈ ఏడాది 10 లక్షల ఎకరాల్లో తెలంగాణ సోనా సాగు చేసి భవిష్యత్తులో విస్తీర్ణం మరింత పెంచుతామని,ఫుడ్ ప్రాసెసింగ్ ఎస్ఈజెడ్‌లు, కోల్డ్ స్టోరేజీలు, పంటల సాగుకు సంబంధించి స్పష్టమైన విధానాలతో సిఎం కెసిఆర్ ఉన్నారని అన్నారు. జిల్లాలవారీగా ఏయే పంట, ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలనే అంశంపై వర్క్‌షాప్‌లు నిర్వహి స్తాం. అన్ని జిల్లాలకు అన్ని రకాలైన పంటల ను కేటాయిస్తాం. సాగు విస్తీర్ణానికి సంబం ధించిన మ్యాపింగ్ ప్రభుత్వం వద్ద ఉంది. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఎస్ఈజెడ్‌లు ఏర్పాటు చేయడంతోపాటు కొత్తగా 40 లక్షల టన్నుల సామర్థ్యంగల గోదాములు నిర్మిస్తాం. ప్రతి నియోజక వర్గంలోనూ కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ 90 శాతం పూర్త యింది. రైతు బీమా పథకం కోసం మొదట్లో రూ. 700 కోట్లు ప్రీమియంగా చెల్లించగా ఈ ఏడాది రూ. 1,100 కోట్లు వెచ్చించాం. విత్తనాల కొరతను అధిగమించాం. తెలంగాణ సీడ్ బౌల్ అవుతోందన్నారు. బృహత్తర ప్రణాళి కతో ముందుకు వస్తున్న తరుణంలో ఇలా విమర్శలు చేయడం సరికాదన్నారు. అంత రూ కలసి తెలంగాణ రైతును ముందుకు తీసుకుని వెళ్లాల్సి ఉందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

ఆటోడ్రైవర్లకు శానిటైజర్ల పంపిణీ

వరంగల్,మే19(ఆర్ఎన్ఎ): జిల్లాలోని హన్మకొండ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు మాస్కులు, శానిటైజర్స్, గ్లౌజులు, సబ్బులను ఆర్డీఏ డీటీ పురుషోత్తం, ఎంవిఐ వేణు పంపిణీ చేశారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ సూచనలను తెలిపి ప్రయాణికుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. తప్పకుండా భౌతికి దూరం పాటించాలని ఎక్కువమందిని ఎక్కించుకోవద్దని సూచించారు.

ఉత్తరాఖండ్ లో కొత్తగా 8 పాజిటివ్ కేసులు

డెహ్రాడూన్, మే 19: ఉత్తరాఖండ్ లో కొత్తగా 8 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తాజా కేసులతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 104కు చేరుకుంది. మొత్తం కేసుల్లో 52 మంది కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జవగా..మరో 51 కేసులు యాక్టివ్ గా ఉన్నాయి. ఒకరు మృతి చెందారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఎలాంటి రెడ్ జోన్లు లేవని ఇప్పటికే ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఉత్పల్ కుమార్ సింగ్ తెలిపారు. లాక్ డౌన్ తో రాష్ట్రంలో చిక్కుకున్న వలస కార్మికులు, కూలీలకు ఒక్కొక్కరికి 5కిలోల చొప్పున రేషన్ బియ్యం అందజేసినట్లు ఉత్పల్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.

ఆ మూడు రాష్ట్రాల వారిని రానివ్వం

బెంగళూరు, మే19: రాష్ట్రంలో కరోనా కట్టడిలో భాగంగా ఈ నెల 31వ తేదీ వరకు గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వారిని ఎట్టిపరిస్థితుల్లో రాష్ట్రంలోకి రానిచ్చేది లేదని కర్ణాటక ప్రభుత్వం స్పష్టంచేసింది. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నామని, ఆయా సమయాలను బట్టి అప్పటి పరిస్థితులను బట్టి ఆయా రాష్ట్రాల విజ్ఞప్తిమేరకు రాష్ట్రంలోకి రానిచ్చే విషయంపై ఆలోచిస్తామన్నారు. ఇదే సమయంలో కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలను రానిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే సేవా సింధు పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకొన్నవారికి, రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణానికి పాసులు పొందినవారిని ఎలాంటి అడ్డంకులు లేకుండా రాష్ట్రంలోకి రానిస్తామని చెప్పారు. ఇలాఉండగా, సోమవారం నాటికి కర్ణాటక వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తమ పేర్లను నమోదు చేసుకొన్నారు. మహారాష్ట్ర నుంచి 49,935 మంది, తమిళనాడు నుంచి 17,756 మంది, గుజరాత్ నుంచి 2,563 మంది కర్ణాటక వచ్చేందుకు ఎదురుచూస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి రాష్ట్రానికి వచ్చినవారిలో దాదాపు 70 శాతం పాజిటివ్ కేసులు నమోదవుతున్నందున ఈలాంటి చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వైద్యశాఖ మంత్రి కే సుధాకర్ చెప్పారు.

జిల్లాలో కందిసాగుకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం

కందితోపాటు సన్న రకాలకు ప్రాధాన్యం
సిఎం కెసిఆర్ సూచనలతో అధికారుల కసరత్తు

వికారాబాద్,మే19(ఆర్ఎన్ఎ): జిల్లా కంది పంట సాగుకు అనుకూలం కాబట్టి సాగును పెంచేందుకు అధికారులు నిర్ణయించారు. గతేడాది వానకాలం సీజన్‌లో సాగైన కంది పంటను ఈ సారి 30శాతం పెంచనున్నారు. ముఖ్యంగా వికారాబాద్, పరిగి డివిజన్లలో కందిసాగును పెంచడంపై అధికారులు దృష్టి సారించారు. ఈ సీజన్‌లో 75 వేల హెక్టార్లకు(కంది సాగును పెంచనున్నారు. ఇప్పటికే తాండూరు డివిజన్‌లో అధిక మొత్తంలో కంది సాగు చేస్తుండగా, మిగతా డివిజన్లలో పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఎర్రనేలల్లో పూర్తిగా కంది పంటను సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించనున్నారు. యాలాల, పరిగి, దోమ, కులకచర్ల మండలాల్లో ఎర్రనేలల్లో సాగవుతున్న పత్తి పంట స్థానంలో కంది పంటను వేసేలా రైతులను ప్రోత్సహించనున్నారు. నల్లరేగడి నేలలు ఉన్న పూడూరు, వికారాబాద్ మండలాల్లో కూడా పత్తి, మొక్కజొన్న పంటలతోపాటు అంతర పంటగా కందిని సాగు చేసే విధంగా రైతులకు ఊరూరా అవగాహన కల్పించనున్నారు. దేశంలో తాండూరు కంది పప్పు ప్రసిద్ధి కాబట్టి రాష్ట్రంలో మిగతా ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే అవసరం లేకుండా, ఇతర రాష్ట్రాలకు, దేశాలకు పప్పు ధాన్యాలను ఎగుమతి చేయడమే లక్ష్యంగా కంది సాగును లక్ష్యానికి అనుగుణంగా పెంచనున్నారు. అలాగే జిల్లాలో సన్నరకం వరి సాగును పెంచాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం వరి 31,063 ఎకరాల్లో సాగు అవుతున్నది. వీటిలో చాలావరకు దొడ్డు రకం పంటనే సాగు చేస్తున్నారు. ఈ వానకాలం నుంచి వరిలో సన్న రకం పంటను 18,638 ఎకరాలకు, దొడ్డు రకాలను 12,425 ఎకరాల్లో సాగు చేసేలా రైతులను ప్రోత్సహించనున్నారు. జిల్లాలో బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా, శ్రీరామ గోల్డ్, మహీంద్రా వంటి సన్న రకాలను సాగు చేయాలని అధికారులు రైతులకు సూచించనున్నారు. సన్నరకం వరి సాగుకు దొడ్డు రకం వరితో పోలిస్తే 28 రోజుల కాలపరిమితి ఎక్కువగా ఉంటుంది. సన్న బియ్యానికి అధిక డిమాండ్ ఉన్న దృష్ట్యా రైతులు సన్న రకం వరి సాగు వైపు మళ్లించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జిల్లా రైతాంగానికి లాభాన్ని చేకూర్చడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే రైతులు ప్రభుత్వం సూచించిన పంటనే సాగు చేయాలని, పంట మార్పిడితో లాభాలు ఆర్జించొచ్చనే ఉద్దేశంతో ఈ వానకాలం సీజన్ నుంచే ఏ పంట సాగు చేయాలనేది సూచించ నున్నారు. ఏ పంటల సాగు పెంచాలనే దానిపై జిల్లా వ్యవసాయాధికారులు కసరత్తు చేస్తున్నారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిని పెంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా జిల్లాలో కంది పంట సాగును పెంచేందుకు నిర్ణయించారు. కంది పంటతో పాటు వరిలో సన్నరకం సాగును పెంచేందుకు రైతులను ప్రోత్సహించనున్నారు. కంది సాగును పెంచనుండటంతో పత్తి పంట సాగును 30 శాతం మేర తగ్గించనున్నారు. అధిక పెట్టుబడి, కూలీల కొరత తదితర సమస్యలను ఎదుర్కొంటున్నందున పత్తి సాగును తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించనున్నారు. మరోవైపు కూరగాయల సాగును కూడా పలు మండలాల్లో పెంచేందుకు జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో కూరగాయల సాగును కూడా ఈ సీజన్ నుంచి పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రధానంగా బంగాళదుంపతోపాటు బీర, సొర, కాకర, బెండకాయ సాగును పెంచేలా రైతులను ప్రోత్సహించనున్నారు. జిల్లాలోని మోమిన్‌పేట్, నవాబుపేట్, పరిగి, దోమ మండలాల్లో కూరగాయల సాగు పెంచడంపై జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

ప్రజాసేవలో వాలంటీర్ల సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయి

-కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్,మే19(నేటినిజం ప్రతినిది): ప్రజాసేవలో తాముసైతం అంటూ ముందుకు వచ్చి రేయింబవళ్ళు ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తున్న పోలీసులకు తమవంతు సహకారంగా ముందుకువచ్చి స్వచ్ఛందంగా సేవలందించిన వాలంటీర్లు ఆదర్శంగా నిలుస్తున్నారని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. తమలోదాగిఉన్న సేవాగుణాన్ని నిరూపించుకునేందుకు లభించిన అవకాశాన్ని వాలంటీర్లు సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు.

ఈ మధ్యకాలంలో రేయింబవళ్ళు ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా విధినిర్వాహణ ధ్యేయంగా ప్రజల రక్షణ,భద్రతలను దృష్టిలో ఉంచుకుని విధుల్లో నిమగ్నమైన పోలీసులకు తమవంతుగా సహకారం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకువచ్చిన వాలంటీర్లకు పోలీస్‌శాఖ తరపున మంగళవారం నాడు ప్రశంసాపత్రాలను అందించారు. కమీషనరేట్ కేంద్రంలో జరిగిన ఈకార్యక్రమానికి పరిమితసంఖ్యలోనే వాలంటీర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడు తూ పోలీసులకు తమవంతు సహకారం అందిస్తూ, ప్రజలు సామాజికదూరం పాటించేవిషయంలో తమవంతు పాత్రను పోషించిన వాలంటీర్లలో అత్యంత చురుకైన వారిని గుర్తించి భవిష్యత్‌లో వారి సేవలను వినియోగించుకుంటామన్నారు. ప్రాంతాలవారీగా కొందరువాలంటీర్లకు పీస్‌అండ్‌వెల్ఫేర్ కమిటిలో నియమిస్తామని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ విధుల్లో వారందించిన సహకారాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛందంగా సేవలందించేందుకు పోలీస్‌శాఖతో కలిసి వాలంటీర్లు ముందుకురావడం ఆహ్వానించదగిన పరిణామమని పేర్కొన్నారు.

పోలీస్ కళాబృందం ఇంఛార్జి రామంచ తిరుపతి ఆధ్వర్యంలో ఆలపించిన పాటలు, నాటికలు,నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్, కరీంనగర్ టౌన్ ఏసిపి పి అశోక్, ఇన్స్‌పెక్టర్లు తుల శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, విజ్ఞాన్‌రావు, ఆర్ఐలు మల్లేశం,జానీమియాలతోపాటు పలువురు పోలీసుఅధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఓపెన్ డ్రికింగ్‌పై పోలీసుల ఉక్కుపాదం

కరీంనగర్,మే19(నేటినిజం ప్రతినిది): బహిరంగప్రదేశాల్లో మద్యంసేవించే వారిపై కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లాల పునర్విజన అనంతరం ఏర్పాటైన కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో వివిధ రకాల నేరాల నియంత్రణలో భాగంగా 2016 అక్టోబర్ నుండి కొన్ని నిషేధాజ్ఞలు అమలవుతున్న విషయం విదితమే.

బహిరంగప్రదేశాల్లో మద్యంసేవించి మద్యంప్రియులు మత్తులో పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తుంటంతో ఈ నిషేధాజ్ఞలను పగడ్బందీగా అమలుచేస్తున్నారు. నేరాల నియంత్రణలో భాగంగా బహిరంగప్రదేశాల్లో మద్యంసేవించడం లాంటి నిషేధాజ్ఞలను కరీంనగర్ కమీషనరేట్‌లో పొడగించబడిన విషయం తెలిసిందే. మద్యంసేవించిన మత్తులో మందుబాబులు వీధుల్లో, రోడ్లపైకివచ్చి అసభ్యపదజాలంతో మాట్లాడుతుండటం అన్నివర్గా